జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 7 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 266 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# త్వరలో బనకచర్లకు టెండర్ల ఆహ్వానం

## డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలి

- హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలి
- జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు
- ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించింది
- మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుంది
- అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి**

త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారు లకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొం దించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - - మిగతా3లో



# ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

- విశాఖను ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీ ఇంధన పరివర్తన ప్రణాళికపై నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్‌తో ప్రభుత్వ ఒప్పందం
- ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులు-వినియోగదారులుగా నూతన విధానాలు
- 2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్ లక్ష్యం
- క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు

## తిరుమలలో విపరీతమైన రద్దీ... అదనపు కౌంటర్ల ఏర్పాటు



- తిరుమలకు వెల్లువెత్తిన భక్తుల జనసందోహం
- అలిపిరిలో 14కు పెరిగిన ఎస్ఎస్‌డీ టోకెన్ కౌంటర్లు
- శ్రీవారిమెట్టు నడక భక్తులకు 5 ప్రత్యేక కౌంటర్లు
- శుక్రవారం సాయంత్రం 5 నుంచి దివ్యదర్శనం టోకెన్లు
- వర్షంలోనూ టోకెన్ల కోసం కొనసాగిన భక్తుల నిరీక్షణ
- క్యూలైన్ల వద్ద టీటీడీ పటిష్ట బందోబస్తు

## 'జీ 7'కు ప్రధాని మోదీకి ఆహ్వానం



- కాంగ్రెస్ విమర్శలకు చెక్
- జూన్ 15 నుంచి 17 వరకు కెనడాలోని కననాస్కిస్‌లో జరగనున్న సదస్సు
- 2019 నుంచి ప్రతిసారీ జీ-7 దేశాల సమావేశానికి అతిథిగా హాజరవుతున్న నరేంద్ర మోదీ



## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మరో అగ్రనేత హతం


- భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు



## తొక్కిసలాట ఘటన.. సీఎం సిద్ధరామయ్య పొలిటికల్ సెక్రటరీపై వేటు

పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

### ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు
## 'షైనింగ్ స్టార్' అవార్డులు





**అమరావతి**

పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండలాల వారీగా ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ మార్గదర్శకాలు విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 9న అన్ని జిల్లా - మిగతా3లో

## ఉగ్రవాదులు అతన్ని కూడా పొట్టనబెట్టుకున్నారు

- పహల్గాం హీరోను గుర్తుచేసుకున్న మోదీ
- మన పోరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం
- మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది
- ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరు



# 'పవన్.. మీ శాఖలో ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా?'

- 143 వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మాయ చేసి గెలిచారు
- చంద్రబాబు ప్రజలకు నిలువునా వెన్నుపోటు పొడిచారు
- వైఎస్సార్‌సీపీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది
- కడప మహానాడుకి జనం నామమాత్రంగా కూడా రాలేదు.
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**తాడేపల్లి**

ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు 143 వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మాయ చేసి గెలిచారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శిం చారు. శుక్రవారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మీడియాతో మాట్లాడిన తాటిపర్తి చంద్రశేఖర్.. చంద్రబాబు ప్రజలకు నిలువునా వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. ' వైఎస్సార్‌సీపీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్ర మానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కడప మహానాడుకి జనం నామమాత్రంగా కూడా రాలేదు. వైఎస్సార్‌సీపీ ఒక్క - మిగతా3లో

# ఏఐ కంప్యూటింగ్ సంస్థ 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

- 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ
- 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు
- ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌తో ముంబయిలో సమావేశమై అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీకి సహకరించాలి



**అమరావతి**

కృత్రిమ మేధ(ఏఐ)లో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ఏఐ కంప్యూటింగ్ సంస్థ 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతోపాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్‌లో మంత్రి లోకేశ్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌తో ముంబయిలో సమావేశమై అమరావతిలో ఏర్పాటు - మిగతా3లో



# ఇకపై ఏటా డీఎస్సీ

- ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టాం
- 'రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ
- ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయం
- అంతిమంగా రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తేవడమే లక్ష్యం"
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మరో అగ్రనేత హతం



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా రెండో రోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ. 25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘావర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.

# ఉగ్రవాదులు అతన్ని కూడా పొట్టనబెట్టుకున్నారు

**శ్రీనగర్:** చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. "మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని మోదీ పునరుద్ఘాటించారు.

**8వ తరగతిలో ఆ సీఎం కల.. మేం నేరవేర్చాం..**

"ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది.



ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చింది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**బ్రిటీష్ వారు చేయలేని పని మోడీ చేశారు**


ఈ నేపథ్యంలోనే, ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశంసిస్తూ, బ్రిటిష్ వారు చేయలేని పనిని ప్రధాని మోదీ పూర్తి చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పుడు 8వ తరగతిలో ఉన్నానని, ఇప్పుడు తనకు 55 ఏళ్లు అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల జమ్మూ కాశ్మీర్ చాలా ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ప్రజలు చాలా ప్రయోజనాలను పొందబోతున్నారు. చీనాబ్ వంతెన రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. ఈ కల చాలా దశాబ్దాలుగా కనిపిస్తోందని ఒమర్ అన్నారు. బ్రిటిష్ వారు కూడా దీని గురించి కలలు కన్నారు. కానీ, బ్రిటిష్ వారు పూర్తి చేయలేనిది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో నెరవేరిందని అన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. దీని వల్ల రాష్ట్ర రైతులకు, ముఖ్యంగా ఆపిల్ వ్యాపారం చేసే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పుడు కాశ్మీర్‌లో పండించే ఆపిల్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకోగలవు. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపరుస్తుంది. దీనివల్ల ఆదాయం పెరగడమే కాకుండా యువతకు ఉపాధి కూడా లభిస్తుందని ఆయన అన్నారు.

**చీనాబ్ బ్రిడ్జి ప్రత్యేకతలు..**

చీనాబ్ బ్రిడ్జి కశ్మీర్‌లో పర్యాటకానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. ఈ బ్రిడ్జిని నది సాధారణ నీటిమట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించారు. జమ్మూకశ్మీర్, రియాసి జిల్లాలోని బక్కల్, కౌరి గ్రామాలను ఈ బ్రిడ్జి అనుసంధానిస్తుంది. భూకంపాలతో పాటు వరదల వంటి వాటిని తట్టుకుని సైతం నిలబడేలా దీన్ని నిర్మించారు. పారిస్‌లో ఉన్న ఈఫిల్ టవర్ కంటే ఈ బ్రిడ్జి 35 మీటర్ల ఎత్తు ఎక్కువగా ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2.86 కోట్ల కిలోల స్టీల్‌ను వాడారు. మైనస్ 10 డిగ్రీల నుంచి 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోనూ ఈ బ్రిడ్జిని ఉపయోగించవచ్చు. ఈ బ్రిడ్జి మొత్తం 1.31 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇందుకుగానూ కేంద్ర సర్కారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్‌ను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించాలన్నది వందేళ్ల క్రితం నుంచి ఉన్న కల. మన దేశాన్ని బ్రిటిషర్లు పరిపాలిస్తున్న కాలంలోనే దీనికి పునాది వేసినప్పటికి ఇప్పటివరకు ఆ కల నెరవేరలేదు.


1905లో బ్రిటిషర్లు ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను పరిశీలించగా, రైల్వే లైన్ నిర్మాణానికి నాటి మహారాజా ప్రతాప్ సింగ్ కూడా ఒప్పుకున్నారు. అయినప్పటికీ పలు కారణాల వల్ల ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలాసార్లు ఈ రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. ఆ కల ఇప్పుడు నెరవేరుతోంది. ఈ బ్రిడ్జి ద్వారా రైల్వే నెట్‌వర్క్‌తో జమ్మూకశ్మీర్ లింక్ అవుతుంది.

## ‘జీ 7’కు ప్రధాని మోదీకి ఆహ్వానం



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది నిర్వహించబోయే జీ-7 శిఖరాగ్ర సమావేశానికి ఇంతవరకూ ప్రధాని మోదీకి ఆహ్వానం అందలేదంటూ చర్చలు జరుగుతున్న తరుణంలో, కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఈ సదస్సుకు ఆహ్వానించారు. జూన్ 15 నుంచి 17 వరకు కెనడాలోని కననాస్కిస్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ శిఖరాగ్ర సమావేశంలో అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, జర్మనీ, కెనడా దేశాధినేతలు పాల్గొననున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నుంచి ప్రతిసారీ జీ-7 దేశాల సమావేశానికి అతిథిగా హాజరవుతూ వస్తున్నారు. అయితే ఈ సారి ప్రధానికి ఈ సదస్సుకు ఆహ్వానం అందించడంలో కాస్త జాప్యం జరిగింది. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ జీ 7 శిఖరాగ్ర సమావేశాలకు భారతదేశానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరమైన లోపమంటూ విమర్శలు గుప్పించింది. అయితే తాజాగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ జీ7కు ఆహ్వానించేందుకుప్రదాని మోదీకి ఫోన్ చేశారు. దీనికి స్పందించిన మోదీ తన హాజరును ధృవీకరించారు. ‘కెనడా ప్రధాని నుండి కాల్ అందుకోవడం ఆనందంగా ఉంది. ఇటీవలి ఎన్నికల్లో ఆయన విజయం సాధించడంపై అభినందించాను. ఈ నెల చివర్లో కననాస్కిస్‌లో జరిగే జీ7 సమ్మిట్‌కు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అని తెలిపాను’ అని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారం ‘ఎక్స్’లో పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ నేతృత్వంలో జీ 7 శిఖరాగ్ర సమావేశాన్ని జూన్ 15-17 తేదీలలో ఆల్బెర్టాలోని కననాస్కిస్ రిసార్ట్‌లో నిర్వహించనున్నారు.

## తరతరాలు మెచ్చేలా..
## రాజ్‌నాథ్‌కు ‘మ్యాంగో మ్యాన్’ గిఫ్ట్



**మలిహాబాద్:** ‘రాజ్‌నాథ్ మామిడి’... రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరుతో కొత్త మామిడి రకం ఉత్పత్తి అయ్యింది. ఉద్యానవనాలు, పండ్ల తోటల పెంపకంలో ప్రత్యేక కృషి చేసి, అందుకు ప్రతిగా ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అందుకున్న కలిముల్లా ఖాన్ ఇప్పుడు మరో మామిడి రకాన్ని ఉత్పత్తి చేశారు. దానికి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మామిడి అని పేరు పెట్టారు ‘మ్యాంగో మ్యాన్’గా పేరొందిన కలిముల్లా ఖాన్, తాజాగా తన తన మలిహాబాద్(ఉత్తరప్రదేశ్) తోటలో సిగ్నేచర్ గ్రాఫ్టింగ్ టెక్నిక్‌ని ఉపయోగించి, పండించిన కొత్త రకపు మామిడికి ‘రాజ్‌నాథ్ ఆమ్’ అని పేరు పెట్టారు. గతంలో ఈయన తాను ఉత్పత్తి చేసిన మామిడి రకాలను సచిన్ టెండుల్కర్, ఐశ్వర్య రాయ్, అఖిలేష్ యాదవ్, సోనియా గాంధీ, నరేంద్ర మోదీ, అమిత్ షా తదితర ప్రముఖ భారతీయుల పేర్లు పెట్టారు. ఖాన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ ‘దేశానికి అర్థవంతమైన సేవ చేసినవారి పేర్లను తాను తన మామిడి రకాలుకు పెట్టుకుంటానని, ఈ రకాలు తరతరాలుగా నిలిచి ఉండాలని కోరుకుంటానని అన్నారు. ప్రజలు కొంతకాలానికి ప్రముఖులను మరిచిపోతుంటారు. అయితే తాను ఉత్పత్తి చేసిన ఈ మామిడి రకాలు ప్రముఖులను గుర్తుచేస్తాయని ఖాన్ అన్నారు. పాకిస్తాన్‌తో ఇటీవల జరిగిన పోరులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ యుద్ధం కాకుండా, శాంతిని కోరుకున్నారని కలిముల్లా ఖాన్ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్ దురాక్రమణకు నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా మామిడి పండ్లకు ప్రసిద్ధి చెందిన లక్నోలోని మలిహాబాద్ గురించి ఆయన మాట్లాడుతూ 1919లో ఈ ప్రాంతంలో 1,300 మామిడి రకాలు ఉండేవని, అయితే కాలక్రమేణా అవి మార్కెట్ నుండి అదృశ్యమయ్యాయన్నారు. అయితే తాను మామిడి రకాలను పునరుద్ధరించడానికి కృషి చేశానని ఇప్పటి వరకూ 300కుపైగా మామిడి రకాలను అభివృద్ధి చేశానని అన్నారు. తన జీవిత లక్ష్యం గురించి ఖాన్ మాట్లాడుతూ తాను ఈ భూమి మీద నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా జనం తాను రూపొందించిన మామిడి రకాలను రుచి చూడాలని కోరుకుంటున్నానని అన్నారు.

## చిన్నారి అత్యాచార ఘటనలో అంతిమ తీర్పు..
## చీకట్లో మృగాడి ఎన్‌కౌంటర్!

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అలంబాగ్ ప్రాంతంలోని చందానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ కుటుంబం నివాసం ఉంటోంది. వీరి రెండున్నర ఏళ్ల బాలిక గురువారం ఉదయం అదృశ్యమైంది. చుట్టుపక్కల వెతికిన తల్లిదండ్రులకు మెట్రో వంతెన కింద అపస్మారక స్థితిలో చిన్నారి పడి ఉండటం గమనించారు. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చిన్నారిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించారు. దీంతో బాధిత బాలిక తల్లిదండ్రులు అలంబాగ్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన 5 పోలీసు బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. సంఘటనా స్థలానికి చేరుకుని.. అక్కడి సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడిని దీపక్ వర్మ (26)గా పోలీసులు గుర్తించారు. నిందితుడు వినియోగించిన స్కూటర్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి, అతడిపై రూ. లక్ష రివార్డు ప్రకటించారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి తెల్లటి స్కూటర్‌పై అక్కడికి వచ్చాడని, మెట్రో స్టేషన్ లిఫ్ట్ వెనుకకు బాలికను తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్ జోన్) ఆశిష్ శ్రీవాస్తవ తెలిపారు.ఈ దారుణ ఘటన జరిగిన 24 గంటల్లోపు నిందితుడు శుక్రవారం తెల్లవారుజామున అలంబాగ్ కంటోన్మెంట్‌లోని దేవి ఖేడా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు లొంగిపోవాలని మొదట ఆదేశించారు. అయితే నిందితుడు పారిపోయేందుకు పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన నిందితుడ్ని లోక్‌బంధు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు చెప్పారు.

# తొక్కిసలాట ఘటన..
# సీఎం సిద్ధరామయ్య పొలిటికల్ సెక్రటరీపై వేటు




**బెంగళూరు:** ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కే.గోవిందరాజ్‌ను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి అనుమతించడం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీంతో కర్ణాటక హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షల మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషాద ఘటనపై చర్యల్లో భాగంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే, బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సీ. బాలకృష్ణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ (సెంట్రల్ డివిజన్) శేఖర్ హెచ్. టెక్కన్నవర్, అదనపు పోలీస్ కమిషనర్ వికాస్ కుమార్, కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏకే గిరీష్‌లను వెంటనే సస్పెండ్ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పనికి ముంబై వెళ్లిన భర్త..
## మరిదిని పెళ్లాడిన భార్య



**లక్నో:** భార్యాభర్తల మధ్య వివాదాలు చోటుచేసుకోవడం.. అవి విపరీత పరిణామాలకు దారి తీయడం మనం చూస్తుంటాం. ఇటువంటి పరిస్థితుల్లో కొందరు దంపతులు విచిత్ర నిర్ణయాలు తీసుకుంటుంటారు. ఇలాంటివి చర్చనీయాంశంగా మారుతుంటాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ పరిధిలోని హరిహర్‌పూర్ నగర పంచాయతీలో ఒక విచిత్ర ఉదంతం చోటుచేసుకుంది. ఇది ఇప్పుడు స్థానికంగా అందరి నోళ్లలో నానుతోంది. ఈ ఉదంతం ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రత్యక్షమై, వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే యూపీలోని గోరఖ్‌పూర్‌లోగల సహజన్వాకు చెందిన ఖుష్బూకు ఆరు నెలల క్రితం హరిహర్‌పూర్‌కు చెందిన కల్లూతో వివాహం జరిగింది. నెల్లాళ్ల తరువాత కల్లూ పని కోసం ముంబైకి వెళ్లాడు. అప్పటి నుంచి ఖుష్బూ ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆమెకు మరిది అమిత్‌తో సాన్నిహిత్యం ఏర్పడింది. ఇది ఇరు కుటుంబాలకు తెలిసింది. అలాగే చుట్టుపక్కల వారి నోళ్లలోనూ నానింది. దీంతో ఖుష్బూ, అమిత్‌లు ఇంటి నుంచి పారిపోయారు. కుటుంబ సభ్యులు వారికోసం తమకు తెలిసిన అన్ని ప్రాంతాల్లోనూ వెదికి, చివరికి వారిని పట్టుకున్నారు. అయితే వారు తాము భార్యాభర్తలుగా ఎప్పటికీ కలిసివుంటామని అందరిముందు తేల్చిచెప్పారు. విషయం హరిహర్‌పూర్ నగర పంచాయతీ చైర్మన్ రవీంద్ర ప్రతాప్ షాహి వరకూ చేరింది. ఆయన ఖుష్బూ, అమిత్‌లతో ఈ సంబంధం సరైనది కాదంటూ, వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే వారు తాము విడిగా ఉండలేమని పెద్దలందరి ముందూ స్పష్టం చేశారు. దీంతో ఇరు కుటుంబాల్లోని వారు ఖుష్బూ, అమిత్‌లకు వివాహం చేయాలని నిశ్చయించారు. పంచాయతీ కార్యాలయంలో ఖుష్బూ, అమిత్‌ల వివాహం నిరాడంబరంగా జరిగింది. అయితే వీరి వివాహానికి ఖుష్బూ భర్త కల్లూ హాజరు కాలేదు. తనకు ఇకపై ఖుష్బూతో ఎటువంటి సంబంధం లేదని కల్లూ తేల్చిచెప్పాడు.

# త్వరలో బనకచర్లకు టెండర్ల ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు.ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులిటెన్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ - నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.



# ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంతో పాటు, విశాఖపట్నంను ఒక ప్రముఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంధన పరివర్తన ప్రణాళికపై (స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్) ప్రభుత్వం, నీతి ఆయోగ్, మరియు ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.



**విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అద్భుతాలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు.

**పెరుగుతున్న డిమాండ్, పెరుగుతున్న ఉత్పత్తి సామర్థ్యం**

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 2019లో 55.6 బిలియన్ యూనిట్లు ఉండగా, 2025 నాటికి ఇది 69.7 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇందులో పారిశ్రామిక రంగానికి 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో ఈ డిమాండ్ మరింత పెరగనుంది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బిలియన్ యూనిట్లకు, 2035 నాటికి 163.9 బిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని అంచనా.


**క్లీన్ ఎనర్జీ లక్ష్యాలు - భారీ పెట్టుబడులు**

ఈ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 1.50 ఎంఎంపీటీఏ (మిలియన్ మెట్రిక్ టన్నుల పర్ యానం) గ్రీన్ హైడ్రోజన్, 25 గిగావాట్ల బ్యాటరీ స్టోరేజ్, 1,500 కేఎల్‌పీడీ (కిలో లీటర్ల పర్ డే) ఇథనాల్, 5,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, మరియు 10,000 టీపీడీ (టన్నుల పర్ డే) బయో సీఎన్జీ-సీబీజీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని, దీని ద్వారా 57.7 గిగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇంధన శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నంను ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు, ఇంధన రంగంలో స్వావలంబన సాధించడం ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ నిర్ణయాలు దోహదపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# తిరుమలలో విపరీతమైన రద్దీ... అదనపు కౌంటర్ల ఏర్పాటు

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు చేపట్టారు. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేసే ఎస్ఎస్‌డీ (స్లాటెడ్ సర్వ దర్శన్) టోకెన్ల జారీ కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉన్న 10 కౌంటర్లకు అదనంగా మరో నాలుగు కౌంటర్లను టీటీడీ అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మొత్తం ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ కౌంటర్ల సంఖ్య 14కు చేరింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన కౌంటర్ల ద్వారా టోకెన్ల జారీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ 14 కౌంటర్లలో, ఐదు కౌంటర్లను ప్రత్యేకంగా శ్రీవారిమెట్టు కాలినడక మార్గంలో తిరుమలకు చేరుకునే భక్తుల కోసం కేటాయించారు. ఈ భక్తులకు దివ్యదర్శనం టోకెన్లను శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి అందించడం ప్రారంభించారు. మిగిలిన తొమ్మిది కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్లను భక్తులకు అందజేస్తున్నారు. ఎస్ఎస్‌డీ టోకెన్ల కోసం భక్తులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. వాతావరణం అనుకూలించకపోయినా, వర్షంలో తడుస్తూనే టోకెన్ల కోసం కౌంటర్ల వద్ద భక్తులు ఓపికగా వేచి ఉండటం కనిపించింది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో, క్యూలైన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా టీటీడీ విజిలెన్స్ అధికారులు మరియు పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# జగన్ కు జైలు తప్పదా



**విజయవాడ :** ఏపీలో విచిత్ర రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో తమిళనాడు మాదిరిగా ప్రతీకార రాజకీయాలకు చిరునామాగా ఏపీ మారుతోంది. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత పరిస్థితి మారింది. అక్కడ ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం పరిపాటిగా ఉండేది. దానికి బ్రేక్ వేశారు సీఎం స్టాలిన్. అయితే దురదృష్టవశాత్తు ఏపీలో మాత్రం ఆ పరిస్థితి ఎక్కువవుతోంది. అక్రమాస్తుల కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. నెలలపాటు జైల్లో ఉండి పోయారు. అయితే తన అరెస్ట్ కు చంద్రబాబు కారణమని భావించిన జగన్మోహన్ రెడ్డి.. అదే చంద్రబాబును అక్రమాస్తుల కేసుల్లో అరెస్టు చేయించారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచగలిగారు. అయితే మొన్నటి ఎన్నికల్లో అదే ప్రభావం చూపించింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయాలన్న డిమాండ్ అధికార పార్టీ నుంచి వినిపిస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో మద్యం కుంభకోణం తో పాటు ఇతర కేసుల్లో వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. కొందరు బెయిల్ పై బయటకు కూడా వచ్చారు. అయితే మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఈ కేసుల్లో కీలక నేతలు, అప్పటి సీఎం ఓ అధికారులు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయంలో భిన్న కామెంట్స్ వ్యక్తం చేశారు. జగన్ అరెస్టు వీలు కాదని అర్థం వచ్చేలా మాట్లాడారు.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పలు అంశాలను చర్చించి ఆమోదం పొందారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై చర్చించారు. ఈ క్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయాన్ని ప్రస్తావించారు. జగన్ అరెస్ట్ కోసం అంతా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. తనను అరెస్టు చేసినందున.. జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేద్దామంటే ఎలా అని ప్రశ్నించారు. సరైన ఆధారాలు, రుజువులు లేకుండా అరెస్ట్ జరగదని అర్థం వచ్చేలా మాట్లాడారు. నిందితులు, నేరచరితు ల తో రాజకీయంగా పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని.. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తేల్చి చెప్పారు. తద్వారా ప్రతీకార రాజకీయాలు లేవని సంకేతాలు ఇచ్చారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కావాలని సగటు టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయి. ఇదే విషయంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.

## ఇకపై ఏటా డీఎస్సీ

**అమరావతి:** ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. "రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ. ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయం. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహణ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి విద్యాప్రమాణాలను మెరుగుపరుస్తాం. అంతిమంగా రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తేవడమే లక్ష్యం" అని దిశానిర్దేశం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ అ-ఆ (అక్షర ఆంధ్ర) ప్రారంభించినట్లు వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, వయోజన విద్య, సమగ్రశిక్ష ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

## 'పవన్.,. మీ శాఖలో ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా?'

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు దినం అని పిలుపునిస్తే లక్షలమంది ప్రజలు వచ్చారు. మీరు ఏ అభివృద్ధి చేయలేక జగన్‌ని దూషించటమే పనిగా పెట్టుకున్నారు. మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి మరింత దిగజారి మాట్లాడుతున్నారు. అలా మాట్లాడటానికి మంత్రికి సిగ్గులేదా?. దళితులకు ఈ రాష్ట్రంలో అవమానం జరుగుతోంది. రాష్ట్రంలో గంజాయి వ్యాపారం చేస్తుంది టీడీపీ వాళ్లే అని గంటా శ్రీనివాసరావు చెప్పారు. టీడీపీ వలనే గంజాయి బజారులో కూడా దొరుకుతోంది. హోంమంత్రి అనితకు కులం కోటాలనే హోంమంత్రి పదవి వచ్చింది. దళితులను కొడితే హోంమంత్రి కేర్‌లేస్‌గా మాట్లాడుతున్నారు. టీడీపీలో చాలామందిపై కేసులు ఉన్నాయి. వారిని ఇలానే బజారులో కొడతారా?. పరిటాల సునీత ఇలాకాలో దళిత బాలికపై నెలల తడబడి అత్యాచారం చేశారు. ఈ ఘటన మీకు కనబడుటం లేదా, అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా?, ఇచ్చిన హామీలను అమలు చేయని చంద్రబాబు వెన్నుపోటు దారుడు కాదా?, విద్యార్థులు, మహిళలు, తల్లులను మోసం చేసింది టీడీపీ కాదా?, రైతులను మోసం చేసింది నిజం కాదా?, చివరకు రాష్ట్రంలో సినిమా హాళ్లను కూడా మూసివేసే పరిస్థితికి తెచ్చారు. మీ నాయకుడు పవన్ కళ్యానే సినిమా వాయిదా వేసుకునే పరిస్థితి వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాఖలో ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా?, పవన్ కళ్యాణ్ అన్న నాగబాబుకి మాత్రమే రాజకీయ ఉద్యోగం ఇప్పించారు. పంచాయతీ రాజ్ శాఖని నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయతీ వ్యవస్థని నాశనం చేశారు' అని మండిపడ్డారు.

## ఏఐ కంప్యూటింగ్ సంస్థ 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

చేయనున్న ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. ఏఐ యూనివర్సిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్టులు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ఏపీని దేశంలోనే అడ్వాన్స్‌డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు: ఏపీ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

కేంద్రాల్లో అవార్డులు ప్రదానం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పదో తరగతిలో 500 (83.33 శాతం) పైన మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ప్రతి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మొత్తం ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు ఈ అవార్డులు ఇస్తారు. వారిలో ఇద్దరు ఓసీ, ఇద్దరు బీసీ, 1 ఎస్సీ, 1 ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్‌లో 830, ఆపైన అత్యధిక మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు జిల్లాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ప్రతి జిల్లాకు 36 మంది చొప్పున ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన పది, ఇంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్‌తో పాటు రూ. 20వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించనున్నారు.

01హరివీరమల్లు పై రాజకీయ నీడ

విజయవాడ, జూన్ 6, (న్యూస్ పల్స్)

చాలా కాలం తరువాత రాబోతున్న పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు గురించి ఫ్యాన్స్, సినీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సినిమా విడుదలకు ముందు టాలీవుడ్‌లో మొదలైన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. దీనికి తోడు రాజకీయం సెగలు కక్కుతోంది. మరోవైపు హరిహర వీరమల్లు కోసం నిర్మాత నుంచి తీసుకున్న 11 కోట్ల రూపాయల అడ్వాన్స్‌ను పవన్ వెనక్కి ఇచ్చేశారు.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసే క్రమంలో హరిహర వీరమల్లు సినిమాను టార్గెట్ చేస్తున్నారు వైసీపీ నేతలు. కొద్దిరోజుల క్రితం సినీ ఇండస్ట్రీలో చెలరేగిన వివాదాన్ని కూడా పవన్‌పై విమర్శలు చేసేందుకు వాడుకుంటున్నారు. సినిమా వాళ్లను జైల్లో వేస్తామని పవన్ బెదిరిస్తున్నారని.. ఇవి దివాళా రాజకీయాలు కావా అని మాజీమంత్రి పేర్ని నాని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తన చెప్పుచేతల్లో ఉన్న మంత్రితో బెదిరింపులకు దిగుతున్నారని.. ఫ్లాప్ సినిమా కోసం ఇంత చేయాలా అంటూ విమర్శించారు.పవన్ కళ్యాణ్ తనకు ఓటేసిన ప్రజలను పట్టించుకోకుండా తన సినిమాల గురించి ఆలోచిస్తున్నారని ఆరోపించారు మరో మాజీమంత్రి అంబటి రాంబాబు. హరిహరవీర మల్లు సినిమా ఐదేళ్లకు పైగా తీశారని.. అది నిర్మాతకు కనకవర్షం కురిపించాలంటూ సెటైర్లు వేశారు.మరోవైపు హరిహర వీరమల్లు చిత్రం ప్రీరిలీజ్ వేడుక వాయిదాపడింది. ఈ నెల 8న తిరుపతి ఎస్వీయూ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని సినిమా యూనిట్ ప్రకటించిందిఇదిలా ఉంటే హరిహర వీరమల్లు కోసం తీసుకున్న పారితోషికాన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. 2020లో అధికారికంగా ఈ సినిమా మొదలు కాగా, సుదీర్ఘ కాలం సెట్స్‌పైనే ఉండిపోయింది. పవన్‌కల్యాణ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమా మరింత ఆలస్యమవుతూ వచ్చింది. ఇన్నేళ్ల పాటు సినిమా సెట్స్‌పైనే ఉండటంతో నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికంగా అదనపు భారం పడింది. ఈ విషయాలను తెలుసుకున్న పవన్‌కల్యాణ్ తాను అడ్వాన్స్‌గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు.

## పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవు..

**అమరావతి:** పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని ఏపీ విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతి లో మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమతో పాటు తెలంగాణ లోని పలు ప్రాంతాల్లో గ్రామీణులకు సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతోనూ, సంబంధిత ఉన్నతాధికారులతోనూ, సంస్థలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు.**

విద్య, వైద్య, విజ్ఞాన, ఉపాధి వికాస రంగాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి లోటకేష్ తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు తెలంగాణలోని మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఈ సంస్థ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు అమలవుతున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలోని బత్తులపల్లి, అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, కణేకల్లు ప్రాంతాల్లో 600కుపైగా పడకలతో మూడు ఆసుపత్రులను ఆర్డీటీ నిర్వహిస్తోందన్నారు. ఏటా 8.5 లక్షల మంది అవుట్‌పేషెంట్లు, 60 వేలకుపైగా ఇన్‌పేషెంట్లకు సేవలు అందున్నాయన్నారు.

## సంపాదకీయం

# విధానాలతోనే పర్యావరణ విధ్వంసం

ఐక్యరాజ్యసమితి మానవతావాద చీఫ్ జారీ చేసిన తాజా హెచ్చరిక ప్రకారం 14,000 మంది పాలస్తీనా పిల్లలు ఆకలితో మరణం అంచున ఉన్నారు. దాదాపు 20 నెలలు అంతర్జాతీయంగా గుర్తించిన మారణహోమం భయానక దృశ్యాలు మన వైపు తిరిగి చూస్తున్నాయి. ఇది అభివృద్ధి చెందుతున్న నాగరికతను ప్రత్యక్షంగా నాశనం చేయడం, స్థానిక ప్రజలను బలవంతంగా స్థానభ్రంశం చేయడం, క్రూరమైన హత్యలకు మన తెరలను స్తబ్దుగా చేసింది. నిస్పృహకు గురిచేసింది. శిథిలాల పర్వతంగా మారిన గాజా చిత్రాలు, విధ్వంసక చర్యలు మన ప్రపంచ భవిష్యత్తుకు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో చూపించే భయంకరమైన చిత్రం మాత్రమే.అంతర్జాతీయ సమాజంలో లేదా ప్రపంచ క్రమంలో కూడా ఈ పరిమాణంలో విధ్వంసం ఆపగల నైతిక దిక్సూచి ఉందనే అపోహను బద్దలు కొట్టింది. పాలస్తీనాలో జరుగుతున్నది ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో స్థానిక భూములు, సంస్కృతి, ఉనికిని బెదిరించే విధ్వంసం, స్థానభ్రంశం ధోరణులను పరిశీలిస్తే మన భవిష్యత్ సైతం ఆందోళనకరంగా కనిపిస్తుంది. స్థానిక ప్రజలు సంరక్షకులుగా ఉన్న పర్యావరణాన్ని నాశనం చేయడం, సహజ వనరులను దోచుకోవడం, విధ్వంసకర అభివృద్ధి ఎజెండా ద్వారా కార్పొరేట్ దోపిడీని మరింతగా చేయడం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణ మార్పుపై బోర్డు రూమ్ చర్చలు ప్రపంచ వేదికలపై కొనసాగుతున్నప్పటికీ, ఎయిర్ కండిషన్డ్ హాళ్ల వెలుపల ఎదురుచూస్తున్న ప్రపంచం తీవ్రమైన ప్రమాదంలో ఉంది. భారతదేశంలో మనం అక్షరాలా వేడిని ఎదుర్కొంటున్నాం. 76% మంది భారతీయులకు నివాసంగా ఉన్న 57% భారతీయ జిల్లాలు ప్రస్తుతం తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా 'అధిక' నుండి 'చాలా ఎక్కువ' ప్రమాదంలో ఉన్నాయని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్ల్యు) తన తాజా అధ్యయనంలో నివేదించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ వ్యవస్థల్లో మార్పులు విపత్తుల ప్రమాదకరమైన పెరుగుదలకు భారతదేశం కేంద్రంగా ఉంది. 2025 వాతావరణ ప్రమాద సూచికలో భారతదేశం 1993 నుండి 2022 వరకు తీవ్ర వాతావరణ సంఘటనల వల్ల తీవ్రంగా ప్రభావితమైన దేశాలలో 6వ స్థానంలో ఉంది. హిమాలయ ప్రాంతం బహుళ విపత్తులను చూసింది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, హిమానీనదాలు, వరదలు, భారీ వర్షపాతం సంఘటనలు పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీశాయి. ఒడిశా వంటి రాష్ట్రాలు తరచుగా తుఫానుల బాధితులుగా మారుతున్నాయి. దీనివల్ల భారీ స్థానభ్రంశాలు సంభవిస్తున్నాయి. అనేక భారతీయ రాష్ట్రాలు కాలానుగుణ వరదల కారణంగా పెద్ద ఎత్తున వినాశనాన్ని ఎదుర్కొంటున్నాయి. 2012- 2022 మధ్య సిఇఇడబ్ల్యు విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో 55% తహసీళ్లలో వర్షపాతం పెరగడంతో, అస్తవ్యస్త వర్షపాతం నమోదైంది. గ్లోబల్ వార్మింగ్, మెరుగైన గ్రీన్‌హౌస్ ప్రభావం దృగ్విషయం, అనియంత్రిత గ్రీన్ హౌస్ వాయు (జిహెచ్‌జి) ఉద్గారాలకు కారణమని చెప్పవచ్చు. ఈ ఉద్గారాలు శిలాజ ఇంధనాల విచక్షణారహిత వినియోగం, నిర్మాణం, తయారీ, వెలికితీత కార్యకలాపాలు, స్థిరమైన అభివృద్ధి వంటి విధ్వంసక అభివృద్ధి కార్యకలాపాల ఫలితంగా ఉన్నాయి.అటవీ నిర్మూలన, కాలుష్యం, వ్యర్థాల ఉత్పత్తి కారణంగా పర్యావరణ విధ్వంసం కూడా ఉంది. మన దేశం గ్లోబల్ వార్మింగ్ అసమాన ప్రభావాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, దాని శిలాజ ఇంధన ఆధారిత కార్బన్ ఉద్గారాలు 2023లో అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో 3వ అత్యధికంగా ఉన్నాయి. ఉద్గారాలను తగ్గించడానికి బొగ్గు ఉత్పత్తిని మందగించడానికి బదులుగా, భారతదేశం బొగ్గు ఉత్పత్తి 2024-2025లో రికార్డు స్థాయిలో 1047 మెట్రిక్ టన్నుల వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం నుండి 4.99% వృద్ధిని సూచిస్తుంది. మైనింగ్ చట్ట సంస్కరణలు బొగ్గు కోసం ఈ ప్రోత్సాహానికి సహకరించాయి. ప్రైవేట్ మైనింగ్‌ను సులభతరం చేశాయి. అభివృద్ధి కార్యకలాపాల కోసం విపరీతంగా జరుగుతున్న అటవీ నిర్మూలన అటవీ విస్తీర్ణంలో నష్టానికి దారితీస్తుంది. కార్బన్ ఉద్గారాలను పెంచడానికి దోహదం చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను సులభతరం చేయడానికి, 'సులభతర వ్యాపారం' కోసం పర్యావరణం, అటవీ, సహజ వనరులను నియంత్రించే రక్షణ చట్టాలను క్రమపద్ధతిలో రద్దు చేశారు. ఇది అటవీ మళ్లింపు, సహజ వనరుల దోపిడీ, అనాలోచిత, అధిక ప్రభావ ప్రాజెక్టులకు నిర్మాణ అనుమతులను సులభతరం చేయడానికి అనుమతించింది. భూమి, పర్యావరణం, సహజ వనరులపై హక్కును రక్షించడానికి పర్యావరణ, భూమి, స్వదేశీ రక్షకులు, ఉద్యమాలు చేసిన సుదీర్ఘ పోరాటాల తర్వాత అమలులోకి వచ్చిన విధానం, చట్టపరమైన, సంస్థాగత ప్రక్రియలు తీవ్ర బలహీనతలను ఎదుర్కొన్నాయి. తప్పులను క్రమబద్ధీకరించడం ద్వారా హక్కుల అమలును కష్టతరం చేస్తున్నాయి. చట్టాన్ని మార్చినప్పుడు, ఉల్లంఘనలకు పరిష్కారాన్ని పొందే ప్రభావిత వర్గాల హక్కులను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రాజెక్టులకు అనుమతుల మంజూరును నియంత్రించే ముఖ్యమైన చట్టాలు గణనీయంగా బలహీనపడ్డాయి, వాటిలో 100కు పైగా సవరణల ద్వారా 2006లో పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్ (ఇఐఎ), 100కు పైగా సవరణల ద్వారా విచ్ఛిన్నమైంది. 2019లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్, 1980లో అటవీ సంరక్షణ చట్టానికి ఇటీవల చేసిన సవరణలు, అనేక ఇతర చట్టాలు ఉన్నాయి. దీని వలన ఈ చట్టాలలో చేర్చిన విలువైన హక్కులు, రక్షణలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పర్యావరణ అనుమతిని మంజూరు చేయడానికి ముందు కఠినమైన ఇఐఎ ప్రక్రియను అనుసరించకుండా ముందస్తు అనుమతి పొందకుండా అలా చేయడం చట్టవిరుద్ధం అయ్యే చోట, ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావ అంచనాను మినహాయించడం, పరిమితులను మార్చడం ద్వారా, ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులు కొనసాగడం సాధ్యమవుతుంది. చారిత్రకంగా, పర్యావరణపరంగా దుర్బలమైన, జీవవైవిధ్యం కలిగిన అటవీ ప్రాంతాలను రక్షించి, నివసించిన ఆదివాసీ వర్గాల వ్యక్తిగత, సమాజ హక్కులు 2006 అటవీ హక్కుల చట్టం, 1996 పంచాయతీల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడం, నీరుగార్చడం ద్వారా తిరస్కరిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్ మొదలైన వాటికి సంబంధించిన ప్రాజెక్టుల కోసం, స్థానిక, ప్రభావిత వర్గాల ఉచిత ముందస్తు సమాచార అనుమతి (ఎఫ్‌పిఐసి)ని నిర్ధారించడానికి ప్రజా సంప్రదింపులు, తప్పనిసరి ప్రక్రియలు తరచుగా దాటేస్తున్నారు. ఒకవేళ పబ్లిక్ హియరింగ్‌లను నిర్వహించినా, అవి తరచుగా మొక్కుబడిగా మారుతున్నాయి. చత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, దేశంలోని ఇతర ప్రాంతాలలో అడవులు, సహజ వనరులను విధ్వంసం నుండి రక్షించడానికి, ఆదివాసీ హక్కులను నిర్ధారించడంలో ఏకకాలంలో పోరాటాలు కొనసాగుతున్నాయి. పర్యావరణ చట్టాలు కూడా సులభంగా మారాయి. ఎందుకంటే ముఖ్యమైన చట్టంలో ఎక్కువ భాగం నోటిఫికేషన్ల రూపంలో ఉంటుంది. అందువల్ల పార్లమెంటరీ చర్చ, సమీక్ష ప్రక్రియను తప్పించుకోవచ్చు. కొన్నిసార్లు ప్రజల నుండి అధికారిక అభ్యంతరాలు ఎదురైనప్పటికీ, సూచించిన మార్పులు లేకుండా, సంప్రదింపుల విధానాన్ని అవలంబించకుండా నోటిఫికేషన్లు ఆమోదిస్తూ ఉండడంతో ఇది తరచుగా ఓ లాంఛన ప్రాయంగా మారుతుంది. లేకపోతే, పార్లమెంటరీ వ్యవస్థలోకి చట్టాలు ప్రవేశించినప్పుడు వాటిని తీవ్రంగా వ్యతిరేకించాలనే రాజకీయ సంకల్పం, అవగాహన చాలా తక్కువగా కనిపిస్తుంది. దీనికి ఒక ఉదాహరణ విపత్తు నిర్వహణ చట్టం, 2005కు ఇటీవల పెద్ద సవరణలు వచ్చాయి. దాని వినాశకరమైన పరిణామాల కారణంగా బిల్లును సమీక్షకు పంపాలని పౌరసమాజం పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, దానిని విస్మరించారు. పెరుగుతున్న అస్థిరత, విపత్తు ప్రమాదం సమయంలో, ప్రజలు అనుభవించే నష్టాలను తగ్గించే రుణ ఉపశమనం, పరిహారం వంటి ముఖ్యమైన నిబంధనలను తొలగించడం బాధిత సమాజ హక్కులకు పెద్ద దెబ్బ. ఇంతలో, ప్రస్తుత అభివృద్ధి నమూనా మరింత విపత్తుకు దారి తీస్తున్నందున, విపత్తు కూడా అభివృద్ధిని నాశనం చేస్తుంది. ప్రణాళిక, అభివృద్ధి విధానంపై లోతైన పునరాలోచన అవసరం. ప్రస్తుత చట్టాలు కూడా అమలులో తీవ్రమైన లోపానికి గురవుతున్నాయి. నియంత్రణల సడలింపు, పర్యవేక్షణ, సమ్మతి లేకపోవడం వ్యాపారులు, ప్రాజెక్ట్ ప్రతిపాదకులకు చట్టాలను ఉల్లంఘించడానికి స్వేచ్ఛగా ఇస్తుంది.

# పుస్తకాల రవాణాకు ఉత్తమమార్గం

భారతీయ తపాలా శాఖ ఎల్లప్పుడూ తన వినియోగదారుల మారుతున్న అవసరాలను గుర్తించి, వారికి మరింత మెరుగైన, వినూత్నమైన సేవలను అందించడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటుంది. విద్యార్థులు విజ్ఞానాన్ని అభ్యసించేందుకు, పుస్తకాలను అమితంగా ప్రేమించే పాఠకుల ప్రత్యేకమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారికి సౌకర్యవంతంగా ఉండేలా 'జ్ఞాన పోస్ట్' అనే ఒక ప్రత్యేకమైన సేవను ప్రారంభించింది. ఈ వినూత్నమైన సేవ ద్వారా విద్యార్థులు, పుస్తక ప్రియులు తమకు అవసరమైన పుస్తకాలను, విద్యా సంబంధిత మెటీరియల్‌ను దేశంలోని ఏ ప్రాంతానికైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా చాలా సులభంగా, వేగంగా, విశ్వసనీయంగా పంపడానికి లేదా స్వీకరించడానికి అవకాశం లభిస్తుంది. గతంలో అందుబాటులో ఉన్న 'ప్రింటెడ్ బుక్ పోస్ట్' సేవ కొన్ని నిర్దిష్టమైన పరిమితులను కలిగి ఉండటం వలన, దానిని గత సంవత్సరం అక్టోబర్ నెలనుండి పూర్తిగా నిలిపివేసి, విద్యార్థుల ఉన్నతమైన విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వారి సౌలభ్యం కోసం ప్రత్యేకంగా ఈ 'జ్ఞాన పోస్ట్' సేవను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ నూతన సేవ విద్యార్థులకు, పుస్తక ప్రియులకు ఒక గొప్ప వరంగా నిలుస్తుంది. 'జ్ఞాన పోస్ట్' సేవ ద్వారా పుస్తకాలను పంపడానికి అయ్యే ఖర్చు చాలా సరసమైనదిగా, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించబడింది. ఈ సేవను ఉపయోగిం చుకునే ఎక్కువ మంది విద్యార్థులు, పుస్తక ప్రియులకు ఇది ఆర్థికంగా కూడా భారంగా ఉండదు. 300 గ్రాముల బరువు వరకు ఉండే పుస్తకాల కోసం కేవలం 20 రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. ఇది తక్కువ చెల్లింపు కావడంతో ఈ సేవను సులభంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మీరు పంపిన పుస్తకం ప్రయాణాన్ని, అది ప్రస్తుతం ఏ స్థితిలో ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలనుకుంటే, భారతీయ తపాలా శాఖ 'ట్రాక్ అండ్ ట్రేస్' అనే ఒక అదనపు, అత్యంత ఉపయోగకరమైన సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. ఈ సౌకర్యాన్ని పొందడానికి, మీరు అదనంగా మరో 17 రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. దీని ద్వారా, మీరు మీ పుస్తకం ప్రస్తుత స్థానాన్ని, అది ఎప్పుడు డెలివరీ అవుతుందో మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ఎక్కడి నుండైనా సులభంగా తెలుసుకోవచ్చు. ఈ సౌకర్యం పంపినవారికి, స్వీకరించేవారికి కూడా మరింత భద్రతా భావాన్ని, మనశ్శాంతిని కలిగిస్తుంది. తద్వారా వారు తమ వస్తువు డెలివరీ గురించి నిశ్చింతగా ఉండగలరు.



'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపడానికి అనుమతించబడిన వివిధ రకాల పుస్తకాలు: గుర్తింపు పొందిన విద్యా బోర్డులు (ఉదాహరణకు: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ - సిబిఎస్‌సి, స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ - ఎస్‌ఎస్‌సి, ఇండియన్ సర్టిఫికేట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ -ఐసిఎస్‌ఇ), భారత ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపబడిన విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు వారి కరస్పాండెన్స్ (దూరవిద్య) లేదా రెగ్యులర్ (ప్రత్యక్ష) కోర్సుల సిలబస్‌లో సూచించబడిన అన్ని రకాల ప్రామాణికమైన, విద్యా సంబంధిత పుస్తకాలను ఈ ప్రత్యేకమైన సేవ ద్వారా పంపవచ్చు. ఇది విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి అవసరమైన ముఖ్యమైన స్టడీ మెటీరియల్‌ను ఎటువంటి ఇబ్బందిలేకుండా, చాలా త్వరగా పొందడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, వివిధ రకాల పోటీ పరీక్షలకు (ఉదా: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ -యుపిఎస్‌సి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - ఎపిపిఎస్‌సి, తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - టిఎస్‌పిఎస్‌సి, బ్యాంక్ పరీక్షలు, వివిధ ప్రవేశ పరీక్షలు - జెఇఇ, నీట్, ఎంసెట్ మొదలైనవి) సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఉపయోగించే ప్రామాణికమైన, సిలబస్‌కు సంబంధించిన అన్ని రకాల సహాయక పుస్తకాలను కూడా ఈ సేవ ద్వారా పంపడానికి అనుమతి ఉంది. వీటితోపాటు, సమాజం వివిధ ముఖ్యమైన అంశాలైన సంస్కృతి, మతం, ఇతర సామాజిక సంబంధిత విషయాలకు సంబంధించిన విలువైన సాహిత్యం, ఏదైనా సంబంధిత భారతీయ చట్టానికి పూర్తిగా లోబడి అధికారికంగా జారీ చేయబడిన లేదా ప్రచురించబడిన పుస్తకాలను కూడా 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపవచ్చు.అయితే, ఈ విషయంలో భారతీయ తపాలా శాఖ నిర్దేశించిన అన్ని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిం చవలసి ఉంటుంది. 'జ్ఞాన పోస్ట్' సేవను ఉపయోగిం చడానికి నియమాలు: ఈ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా, పంపినవారు, స్వీకరించేవారు ఇద్దరూ ఎటువంటి అనవసరమైన సమస్యలు లేకుండా ఈ సేవ పూర్తిస్థాయి ప్రయోజనాలను పొందవచ్చు. మొదటగా 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపే ప్రతి ప్యాకెట్ బరువు విషయంలో ఒక నిర్దిష్ట పరిమితిని భారతీయ తపాలా శాఖ స్పష్టంగా నిర్దేశించింది. మీరు పంపే ప్రతి ప్యాకెట్ తప్పనిసరిగా కనీసం 300 గ్రాముల బరువును కలిగి ఉండాలి. అంతకంటే తక్కువ బరువు ఉన్న చిన్న ప్యాకెట్‌లను ఈ ప్రత్యేకమైన సేవ ద్వారా పంపడానికి అనుమతించబడదు. అదే సమయంలో మీరు పంపే ప్యాకెట్ గరిష్ట బరువు మాత్రం 5 కిలోలను మించకూడదు. ఒకవేళ పంపాలనుకుంటున్న ప్యాకెట్ 5 కిలోల కంటే ఎక్కువ బరువును కలిగి ఉంటే, అది 'జ్ఞాన పోస్' సేవకు అర్హత పొందదు. దానిని సాధారణ పార్సిల్ సేవ ద్వారా మాత్రమే పంపవలసి ఉంటుంది. అందువల్ల, పంపే ముందు మీ ప్యాకెట్ బరువును సరిగ్గా తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. రెండవది 'జ్ఞాన పోస్ట్' సేవ ప్రధాన, ముఖ్యమైన ఉద్దేశం వ్యక్తిగత, విద్యా సంబంధిత అవసరాలను మాత్రమే తీర్చడం. అందువల్ల ఎలాంటి వాణిజ్యపరమైన పుస్తకాలను (అంటే, వ్యాపార లాభాలకోసం పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి తిరిగి విక్రయించే ఉద్దేశంతో ఉన్న పుస్తకాలు) ఈ ప్రత్యేకమైన సేవద్వారా పంపడానికి ఖచ్చితంగా అనుమతి లేదు. ఈ నియమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఈ సేవ నిజంగా విద్యను అభ్యసించే విద్యార్థులు, జ్ఞానాన్ని పొందాలనుకునే పాఠకులకు మాత్రమే అందుబాటులో ఉండాలి, వ్యాపార ప్రయోజనాల కోసం కాదు. మూడవది, ఒక నిర్దిష్ట, క్రమమైన వ్యవధిలో క్రమం తప్పకుండా ప్రచురించబడే పుస్తకాలు, పత్రికలు లేదా ఇతర క్రమానుగత ప్రచురణలు ఈ సేవ ద్వారా పంపడానికి అర్హత పొందవు. ఉదాహరణకు, వారపత్రికలు, పక్షపత్రికలు, నెలవారీ మ్యాగజైన్‌లు, రెండు నెలలకోసారి వచ్చే ప్రచురణలు, త్రైమాసిక పత్రికలు, అర్ధ వార్షిక పత్రికలు, ఇలాంటి ఇతర క్రమానుగత ప్రచురణలను 'జ్ఞాన పోస్ట్' ద్వారా పంపకూడదు. ఈ నియమం ముఖ్య కారణం ఏమిటంటే, ఈ సేవ ప్రత్యేకంగా విద్యా సంబంధిత పుస్తకాలు, స్టడీ మెటీరియల్ కోసం మాత్రమే ఉద్దేశించబడింది, క్రమం తప్పకుండా వచ్చే పత్రికల వంటి వాటి కోసం కాదు. నాల్గవది, మీరు పంపే పుస్తకాలపై కేవలం పుస్తకాల జాబితా లేదా విషయ సూచిక మాత్రమే ఉండాలి. పుస్తకాల రచయిత పేరు లేదా ప్రచురణకర్త పేరు వంటి సమాచారం ఉండవచ్చు. కానీ ఎలాంటి ప్రకటనలు (అంటే, ఇతర ఉత్పత్తులు లేదా సేవలను ప్రోత్సహించే ప్రకటనలు) పుస్తకాలపై లేదా ప్యాకెట్‌లో ఉండకూడదు. ప్రకటనలు లేని స్వచ్ఛమైన విద్యా సంబంధిత మెటీరియల్‌ను మాత్రమే ఈ సేవ ద్వారా పంపాలి. ఒకవేళ ప్రకటనలు ఉన్నట్లు కనుగొనబడితే, మీ ప్యాకెట్ సాధారణ పార్సిల్ ఛార్జీలకు లోబడి ఉంటుంది. చివరగా, మీరు పంపే ప్యాకెట్‌లోని ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ పేరు లేదా పుస్తకాన్ని ప్రచురించిన ప్రచురణకర్త పేరు స్పష్టంగా ముద్రించి ఉండాలి. ఈ ముఖ్యమైన నియమం పుస్తకం మూలాన్ని, దాని ప్రామాణికతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. ఈ నియమాలన్నింటినీ మీరు తప్పనిసరిగా పాటించడం ద్వారా, 'జ్ఞాన పోస్ట్' సేవను ఎటువంటి ఇబ్బంది లేకుండా, చాలా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. 'జ్ఞాన పోస్ట్' సేవ భారతీయ తపాలా శాఖ ఒక గొప్ప విజయవంతమైన ప్రయత్నం. ఇది విద్యార్థులు, పుస్తక ప్రియులకు సరసమైన ధరలలో వేగవంతమైన, సురక్షితమైన పుస్తకాల పంపిణీ సేవను అందిస్తుంది. ఈ సేవ ద్వారా విద్యా సంబంధిత పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్రామాణికమైన సాహిత్యాన్ని సులభంగా పంపవచ్చు, ఇది విద్యా రంగానికి ఒక పెద్ద మద్దతుగా నిలుస్తుంది. ఈ నూతన సేవ విద్యార్థుల జీవితాలను సులభతరం చేస్తుంది, జ్ఞానవ్యాప్తికి ఒక ముఖ్యమైన సాధనంగా మారుతుంది.

# పోషకాహార లోపమే వ్యాధులకు మూలం

మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్య రాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహి స్తుంది ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కోనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహరం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించ డానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు



కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు.అలాగే వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం.ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గ చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# కోచింగ్ సెంటర్ పేరుతో నడుపుతున్న నారాయణ జూనియర్ కాలేజ్ ని సీజ్ చెయాలి

బండి చలపతి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్లో వున్న నారాయణ కొంచింగ్ సెంటర్ పేరుతో నడుపుతున్న జూనియర్ కాలేజి ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది .. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నగరం లో నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం వారు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు లేకుండా కోచింగ్ సెంటర్ల పేరుతో దాదాపుగా ఒకొక్క విద్యార్థి దగ్గర నుంచి 1,50,000 నుంచి 2,60,000 వరకు ఫీజ్ లు వసూలు చేస్తున్నారని నీట్, ఎంసెట్, ఐఐటి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసే విధంగా రంగు రంగుల బ్యానర్లు కరపత్రాలతో విద్యార్థులనీ ఆకర్షిస్తూ అడ్మిషన్ లు చేసుకున్న తర్వాత కచ్చితంగా ఇక్కడే బుక్స్ తీసుకోవాలని యూనిఫాం, మెటీరియల్ పేర్లతో వొకొక విద్యార్థి దగ్గర నుంచి 22000 రూపాయిలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. రేపటి నుండి నగరం లో వున్న నారాయణ స్కూల్స్ దగ్గరకు వెళ్ళి బుక్స్ అమ్ముతున రూంమ్ కి తాళాలు వేసి విద్యాశాఖ అధికారులను పిలిపించి సీజ్ చేస్తామన్నారు, అనుమతి లేని నారాయణ జూనియర్ కాలేజీ మరియు స్కూల్ బిల్డింగ్ లను గుర్తించి రోజు వారీ కార్యక్రమాలు చేస్తామని తెలియచేసారు.. రేపు ఉదయం న్యూ బాలాజి కాలని లోని ఎబీపీ స్కూల్ ముందు ధర్నా చేస్తామని సోమవారం రోజున ఏఐఏస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్ని విద్యార్థి సంఘాలని ఆహ్వానించి బైరాగి పట్టెడ లోని జీవిస్కే భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి నారాయణ విద్యాసంస్థ ల పై జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ ప్రకటిస్తామని తెలియచేశారు... ఆర్ఐఓ ఆఫీసు నుంచి వచ్చిన ప్రభుత్వ అధికారి ఎమ్ఆర్ పల్లి సర్కిల్ వున్న నారాయణ కోచింగ్ సెంటర్ కి విచేసి విద్యార్థుల తో నేరుగా మాట్లాడి విషయాలు తెలుసుకున్న తర్వాత ఈ బిల్డింగ్ కి ఏటువంటి అనుమతి లేదనీ మరియు కోచింగ్ కాకుండా జూనియర్ కాలేజ్ నడుపుతున్నారని గుర్తించి వెంటనే యాజమ్యం వారికి నోటీసు లు జారి చేసి రేపటి నుంచి ఈ బిల్డింగ్ లో తరగతులు నిర్వహించ కూడదని తెలియ చేసారు... ఈ కార్ర్యమంలో ఏఐఏస్ఎఫ్ నాయకులు చంద్ర నాయక్,ఓం రాజ్, వినయ్, విష్ణు, గ్రేస్, సిద్దు, నగర నాయకులు పాల్గొన్నారు...

# మోడీ బాటలో కార్మికులకు ద్రోహం చేసిన కూటమి ప్రభుత్వం

సిఐటియు




**జూన్ 6, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కేంద్రంలోని మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలను యధాతథంగా రాష్ట్రంలో అమలు చేయటానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తూ కార్మిక వర్గానికి తీవ్ర ద్రోహం చేసిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 12 గంటలుగా మార్చడం మహిళలకు నైట్ డ్యూటీలను చట్టబద్ధం చేయటం అత్యంత అన్యాయమైన విషయాలని దీనిని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు. శుక్రవారం నాటి ఉదయం సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద సిఐటియు కార్యకర్తలు, నాయకులు కార్మిక చట్టాలను సవరిస్తూ రాష్ట్ర మంత్రివర్గం చేసిన నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. కందారపు మురళి ప్రసంగిస్తూ ఎన్నో పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేవలం ఒక్క కలం పోటుతో చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయటాన్ని తీవ్రమైన విషయంగా కార్మిక వర్గం భావిస్తున్నదని అన్నారు. ప్రతి ఐదు గంటలకు ఒకసారి అరగంట విశ్రాంతి తీసుకునే సౌకర్యాన్ని రద్దుచేసి ఆరు గంటలకు ఒకమారు విశ్రాంతి తీసుకోవడానికి చట్టంలో అనుమతించారని ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చారని ఆయన ఆరోపించారు. పని గంటలు మార్చడంపై ఉన్న శ్రద్ధ కార్మికులకు వేతనాలు పెంచడంపై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జిలాని ప్రసంగిస్తూ రానున్న రోజుల్లో ఆర్టీసీలో పని భారం విపరీతంగా పెరుగుతుందని రాష్ట్ర మంత్రివర్గం చేసిన తీర్మానం ఫలితంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ లేబర్ కోడ్ ల అమలును ఆపివేయాలని కోరుతూ జూలై 9న దేశవ్యాప్త సమ్మె కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని ఆయన వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం పై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపిస్తే తిరిగి ఆ ప్రజలకే ద్రోహం చేయటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తిరుగులేని విజయాన్ని సాధించిన రోజే కార్మిక వర్గానికి ద్రోహం చేసే చర్యలకు రాష్ట్ర మంత్రివర్గం పాల్పడటానికి ఆయన తీవ్రంగా ఖండించారు. జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికులు సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేణుగోపాల్, మునిరాజా బుజ్జి, ఈ ఎస్ కుమార్ భాస్కర్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ దాటడం మరియు వాటి ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన

ఆర్పిఎఫ్ ఏఎస్ఐ రవిశంకర్ రావు





**గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి):** రైల్వే పట్టాలు దాటడం ఒక ప్రమాదకరమైన చర్య మరియు అది ఒక శిక్షార్హమైన నేరం. పట్టాలు దాటడం వల్ల ప్రమాదాలు సంభవించవచ్చు,మరియు రైల్వే ట్రాక్ వద్ద గేదెలను మేపుట, రైళ్లపై రాళ్లు రువ్వడం, గేటు వేసి ఉండదు దాని కింద నుంచి దూరి వెళ్ళుట అది చట్టం ప్రకారం నేరంగా పరిగణించబడు తుంది, దీని వలన ఆరు నెలల వరకు జైలు శిక్ష, రూ. 1,000 వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు అని ఆర్ పి ఎఫ్ ఏఎస్ఐ కే రవిశంకర్ రావు,ఏ ఎస్ ఐ.పి.ఎఫ్. ఎం.ఈరేసు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రైల్వే ట్రాక్ పక్కన నివాసం ఉంటున్న ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మద్దికేర రైల్వే స్టేషన్‌కు వెళ్లి, అక్కడ ఒక పశువుల కాపరి రైల్వే ట్రాక్ కు కొంత దూరంలో గేదెలను మేపుచూ కనిపించాడు. పశువుల కాపరికి రైల్వే ట్రాక్ దగ్గరలో పశువులను మేపుట నేరము అని తెలియపరిచి అతనిని అక్కడి నుంచి గేదెలతో సహా పంపించటం జరిగింది.

# స్విమ్స్ కార్మికుల సమస్యలను తక్షణ పరిష్కరించాలి

రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తున్న కార్మికులు.



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్విమ్స్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత రెండు సంవత్సరాలుగా డైరెక్టర్ కు, అధికారులకు, టీటీడీ, శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో సమ్మె బాటకు సిద్ధమైన కార్మికులు. సమ్మె నోటీసు ఇచ్చి నిన్నటి నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళ్లక తప్పదని సిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వి సూరి జి రవి తెలిపారు. ఒకచోట పని చేసేటటువంటి కార్మికులకు ఒకరికి ఒక రకమైన ఇంకొకరికి ఇంకో రకమైన అన్యాయం చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. వీరితో పాటు పనిచేస్తున్న మిగిలిన విభాగాల కార్మికులందరికీ గత రెండు సంవత్సరాల లో రెండు దఫాలు వేతనాలు పెరిగాయి వేతనాలు పెరగకుండా యాజమాన్యం వివక్షత చూపుతున్నదని అన్నారు. శానిటేషన్ అనే లేని పేరును వీరికి తగిలించడం వల్ల ఆ పేరు వీరికి శాపంగా మారిందని అధికారులు చేస్తున్న తప్పుకు కార్మికులు బలయ్యారని అన్నారు.

అధికారులు చేసిన తప్పులను అధికారులు సరి చేసుకోవాలని కార్మిక సమస్యలు తక్షణ పరిష్కరించాలని లేనిపక్షంలో 14 రోజుల తర్వాత కార్మికులందరూ సమ్మెలోకి వెళతారని తెలిపారు.

# వ్యాధి నిరోధక టీకాల తో తల్లి బిడ్డ సురక్షితం



డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్

**గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి):** వ్యాధి నిరోధక టీకాలతో తల్లి బిడ్డ లు సురక్షితంగా ఉంటారని డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ అధికారి డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు.శుక్రవారం గుంతకల్లు పట్టణంలోనే అంబేద్కర్ నగర్ ప్రాథమిక అర్బన్ కేంద్రం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారుల కు,గర్భవతులకు,బాలింతలకు,అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు.అలాగే వారికి ఏ ఏ సమయంలో ఏ ఏ సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు .అనంతరం ఆయన వ్యాధి నిరోధక టీకాలను ఎలా వేస్తున్నారు,ఎలా వేయాలి అనే విషయాలను సిబ్బందికి తెలిపారు.క్రమ పద్ధతిలో గర్భవతులకు ,బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా వ్యాధినిరోధక టీకాలు వేయాలని తెలిపారు.అలాగే వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా అవగాహ న కల్పించాలనితెలిపారు. అంతేకాక ఎప్పటికప్పుడు ఆన్లైన్ వర్కు పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు.ఆర్ సి హెచ్ రిపోర్టు,ఇమినైజేషన్ రిపోర్టు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యాధికారిని డాక్టర్ అరుణ,డాక్టర్ హరిత, అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రఘునందన్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణు, సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, సచివాలయ వార్డు హెల్త్ కార్యదర్శులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుర మృతి బాధాకరం

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నా.

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.



**.జూన్ 6, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చిత్తూరు పార్లమెంటు పరిధిలోని వీ.కోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లికి చెందిన ముగ్గురు బాలురు చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందడం చాలా బాధాకరమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం విచారం వ్యక్తం చేశారు.అలాగే మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. స్థానిక టీడీపీ నేతల ద్వారా మోట్లపల్లికి చెందిన కుషాల్, నిఖిల్,జగన్ లు సరదాగా ఈతకెళ్లి మృతి చెందిన విషయం తెలుసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉండాలని నాయకులకు ఆయన సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారాయన అదేవిధంగా మృతుల కుటుంబీకులకు తన సంతాపాన్ని తెలియజేసారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు

## టిటిడి ముఖ్య భద్రతాధికారిని కలిసిన జర్నలిస్ట్ నేతలు



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుమల తిరుపతి దేవస్థానముల చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫిసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మురళీ కృష్ణను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపాల్, పరంధామ రెడ్డి, అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ మబ్బు నారాయణ రెడ్డి, తిరుచానూరు రవి తదితరులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేసారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడే విషయంలో జర్నలిస్టులు అందరూ మీకు సహకరిస్తారని, అదేవిధంగా స్థానిక సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరం కలిసి టీటీడీ ప్రతిష్టతను మరింత పెంపొందిస్తామని తెలియజేసారు.లి

## తిరుచానూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గంగమ్మకు భక్తి శ్రద్ధలతో సారే సమర్పణ



**జూన్ 6, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు గంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్యవైశ్యులు శ్రీ పద్మావతి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో సారెను అమ్మవారికి సమర్పించి, పొంగలి నైవేద్యం నివేదించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తానుకొండ సతీష్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారికి సారే సమర్పించే ఆనవాయితీ మొట్ట మొదటి సారిగా ప్రారంభించామని ప్రతి సారి ఈ ఆనవాయితీ కొనసాగిస్తామని అన్నారు, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, కోశాధికారి రవి, మహిళామండలి అధ్యక్షురాలు కుమారి, మహిళా కిరణాలు అధ్యక్షురాలు రమ్య, యువ కిరణాలు అధ్యక్షుడు కళ్యాణ్, అపర్ణ, రెడ్డెమ్మ, ఇందిర, పావని కళ,కుసుమ, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో తుడా చైర్మన్,టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యులు...



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న తుడా చైర్మన్,టీటీడీ ఎక్స్ అఫీషియో డాలర్స్ దివాకర్ రెడ్డి ఆలయ డిప్యూటీ ఈవో పి హరింద్రనాథ్,ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన ముందుగా ఆలయ ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో రుత్వికులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తుడా పరిధిలో ఉన్న తిరుచానూరు సైతం రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడే విధంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. తనకు తుడా చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ,మంత్రి నారా లోకేష్ కు ఎల్లవేళల రుణపడి ఉంటానని అన్నారు. అంతకముందు తిరుచానూరు టిడిపి ముఖ్య నాయకులు డాలర్స్ దివాకర్ రెడ్డినీ ఘనంగా సత్కరించారు.

# ఆర్ఎంపీ లు కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేయండి

ఆర్ డి ఓ శ్రీనివాస్



గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆర్ఎంపీలు,పీఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోనే ఆర్డిఓ కార్యాల యంలో ఆర్ఎంపిలు, పి.ఎం.పి లకు లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ వివక్షతను విడనాడాలని క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీలో పీఎంపీలు ప్రజలకు అవగాహ న కల్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి పరిస్థితుల్లోనూ గర్భవతులను పరీక్షించరాదని,వారికి స్కానింగ్ సెంటర్లకు రెఫెరల్ చేరాదని పేర్కొన్నారు.ఐదు సంవత్సరాలు లోపు పిల్లలును ఎటువంటి పరిస్థితుల్లో పరీక్షలు గాని,చికిత్స గాని నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సురక్షిత మైన నీరు తాగాలని,ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చిన్న మొత్తంలో నైనా కట్టుకోవాలని,ఏదైనా కుటుంబ పెద్ద కు అనివార్య కారణాలవల్ల ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం లబ్ధి పొందుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనా దారులు డ్రైవరు మరియు సహా ప్రయాణికులు తప్పక హెల్మెట్ ధరించాలని, అది తమ బాధ్యత అని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజే షన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ గణాంకాలు తెలుపుతూ మన అనంతపురం జిల్లా రాష్ట్రంలో అట్టడుగు స్థానంలో ఉన్నట్లు ప్రతి ఒక్కరూ వెయ్యి మంది మగ పిల్లలకు 890 మంది ఆడపిల్లలు మాత్రమే అనంతపురంలో నమోదు కాబడుతున్నదని,రాష్ట్ర స్థాయిలో వెయ్యి మంది మగ పిల్లలకు 930 మంది ఆడపిల్ల లు ఉండాలని అందుకు ప్రతి ఒక్కరు కూడా క్షేత్రస్థాయిలో ఆడపిల్లలు లింగ నిర్ధారణ వ్యతిరేకించాలని ఆదేశించా రు.అలాగే ఆర్ఎంపి,పిఎంపీ లు గర్భవతులు కు ఏట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ కొరకు గానీ,ఆమె ఆరోగ్య కోసం గాని ఎటువంటి పరీక్షలు మరియు స్కానింగ్ సెంటర్ కానీ రిఫర్ చేయరాదని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లను పొట్టని ద్దాం ఎదగనిద్దాం చదువు కోనిద్దాం మరియు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండే విధంగా చేయాలని తెలియజేశారు.ఆర్.ఎం.పి పి.ఎం.పి లు వారు చేయవలసినవి చేయకూడ నివి సవివరంగా తెలియజేసి వీటిని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలియ జేశారు.మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూది మందులు లేదా సెలైన్లు ఎక్కించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూషణం,పిపి యూనిట్ డాక్టర్లు అరుణ,హరిత,అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు స్వాతి, సజీవ,రఘునందన్ మరియు డిప్యూటీ హెల్త్%జ%ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా యోగాంధ్ర 2025 సన్నాహక కార్యక్రమాలు...



**జూన్ 6, తిరుపతి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025లో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బోధన సిబ్బంది ఈరోజు ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి ఉమ గారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు ఆన్లైన్లో ఈ నెల యోగ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం తో పాటు యూనివర్సిటీలో కూడా యోగాసనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు మరియు బయట వారికి కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుండి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటానికి యోగాని తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీచింగ్ ఫ్యాకల్టీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్ రజిని, వివిధ విభాగాల డీన్ లు మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు

## తహసిల్దార్ రమాదేవి కు ఘనంగా వీడ్కోలు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం తహసిల్దార్ రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ఉన్నతాధికారులు నియమించడంతో శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు మాట్లాడుతూ తహసిల్దార్ రమాదేవి చక్కగా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు ను ఎప్పుడు కప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్నులు పొందారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళు తున్న తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తాను దాదాపు పది నెలలు తుగ్గలి మండలంలో విధులు నిర్వహించానని, ఇక్కడ ప్రజలు ఎంతో మంచివారని ఆమె తెలిపారు. అలాగే తమ సిబ్బంది కూడా తమకు సహకారం చక్కగా అందించారని, ఇలాంటి ప్రాంతం వదిలి వెళ్లడం బాధాకరమని, అయినప్పటికీ తాము ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి అధికారులు ఎక్కడికి బదిలీ చేసిన అక్కడికి వెళ్లి ప్రభుత్వ ఆశయాలు నెరవేరుస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, సీనియర్ అసిస్టెంట్ రాముడు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు సి. నాగేంద్ర, నవీన్ పటేల్ రెడ్డి, నాగలక్ష్మి, కాశి రంగనాథ్, స్వరూప, రంగన్న, రాజేశ్వరి, నయూమి, నాగేంద్ర, కృష్ణారెడ్డి, లక్ష్మి, తిమ్మయ్య, గోపాల్ ,రాజేశ్వరి, రహిమాన్, రంగప్ప, సచివాలయ సర్వేయర్లు వీఆర్ఏలు నగేష్ , అంపయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అధికారులకు, క్యాడర్‌కు బాపట్లలో శిక్షణ



**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్లలోని ఇటీసీ కేంద్రంలో జూన్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఏపీ సీ ఎన్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో ఏ డి ఏ లు, మండల వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖాధికారులు, ఏపీసీఎన్ఎఫ్ క్యాడర్ పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి వై. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం విస్తరణకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని, చిన్నసన్నకారు రైతులకు ఈ విధానం ప్రయోజనాలు చేకూరుస్తుందన్నారు .ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలలో రిసోర్స్ పర్సన్లను తయారు చేస్తున్నామని తెలిపారు. ఉద్యానవన శాఖాధికారి జెన్నిమ్మ ప్రకృతి పద్ధతుల్లో పెరటి తోటల ప్రయోజనాలపై వివరించారు. ఈ శిక్షణలో పీఎండీస్ సాగు, ఏ గ్రేడ్ విధానం, ఎటిఎం మోడల్స్, అమృతాలు, కషాయాల తయారీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. త్వరలో డివిజన్ స్థాయిలో రైతు సేవా కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు రామచంద్రం, భాగ్యలక్ష్మి, అదనపు డిపిఎం మోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జనసేన నేతలు..




**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన జన సైనికుడు మధుసూదన రావు కుటుంబానికి.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రూ.50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన విషయం విధితమే.. అందులో భాగంగా నెల్లూరు జిల్లా కావలిలో ఉన్న మధుసూదన రావు కుటుంబానికి రూ. 50 లక్షల చెక్కును జనసేన పార్టీ తరపున అందజేయడం కోసం.. శుక్రవారం ఉదయం రాష్ట్ర టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ కాన్ఫ్లిక్ మేనేజ్మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా.. వారికి తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ సుమన్ బాబు.. ఆ పార్టీ నేతలు బాలాజి, పవన్ కుమార్, సుధాకర్, నవీన్ కుమార్ తదితరులతో కలసి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడమ్మ కాలువలో పూడిక తీత పనులను ప్రారంభించిన పోలవరం నీటి సంఘం

అధ్యక్షులు పాదం ప్రసాద్..





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 6** సాగునీరు ఇబ్బందులను అధిగమించేందుకు పోలవరం కడమ్మ కాలువలో పూడిక తీత పనులు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఇరిగేషన్ డి ఈ వరప్రసాద్ పనులను పరిశీలించారు. గత సాగునీటి కాలువలో పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో కిందనున్న పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలువలో పూడిక తీత పనులను చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలవరం నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ మాట్లాడుతూ పంట కాలువలో పూడిక తీత పనులను రైతుల సమక్షంలో చేపట్టామని ఆయన అన్నారు. అలాగే కాలువలో పూడిక, చెత్త చెదారంతోపాటు కాలువ గట్టు పైన చాలాచోట్ల చెట్లు ఏపుగా పెరిగాయని అన్నారు. సుమారు రెండు కిలోమీటర్లు మేర ఉన్న ఈ పంట కాలువ బాగు చేయడానికి సుమారు పది రోజులు పైనే పడుతుందని, రైతులందరూ సహకరించాలని నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## యస్వీయూ పరిధిలో డిగ్రీ ఇన్ స్టెంట్ పరీక్షలు

ఫీజు గడువు



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఇన్ స్టెంట్ పరీక్షల కోసం నోటిఫికేషన్ యస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి డా? రాజమాణిక్యం విడుదల చేశారు. 2022 -23 బ్యాచ్ లో రెగ్యులర్ గా డిగ్రీ చదివి , ఐదవ సెమిస్టర్ ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం యస్వీయూ ఇన్ స్టెంట్ పరీక్షలు నిర్వహిస్తుందని , 25/6/2025 నుండి ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం సెషన్స్ లో జరుగుతాయని వారు తెలియజేశారు. అయితే ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించాలని అన్నారు. ఒక సబ్జెక్టుకు 3వేలు, రెండు సబ్జెక్టులకు 4,500, మూడు సబ్జెక్టులకు 5 వేలు, నాలుగు సబ్జెక్టులకు 5,500, అయిదు సబ్జెక్టులకు 6 వేలు, ఆరు సబ్జెక్టులకు 6,500 రూపాయలు ఫీజు చెల్లించాల్సి వుంటుందని తెలియజేశారు. 16/6/2025 తేదీ లోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చని ,1500 రూపాయల అపరాధ రుసుముతో 18/6/2025 వరకు, 3,500/- రూపాయల అపరాధ రుసుముతో20/6/2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు అన్నారు.సంబంధిత వివరాలను యస్వీయూ పరీక్షల వెబ్ సైట్లో చూడవచ్చని వారు తెలిపారు.

## మంచినీటి సమస్యపై గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన వార్డ్ మెంబర్ అప్పలస్వామి.



**అనంతగిరి.జూన్.6 ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. మండలంలో లంగుపర్తి పంచాయితీ పెదబయలు గ్రామంలో మంచినీటి ఎద్దడి వల్ల గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని .పెదబయలు గ్రామ వార్డు మెంబరబడ్నాయన అప్పలస్వామి. అరకువేలి మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దోన్నుదొర ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరై నీటి సమస్య పరిష్కారం కోరుతూ ఫిర్యాదు సమర్పించడం జరిగిందని .పరిష్కారానికి చర్యలు చేపడతామనిఇంచార్జ్ దొర తెలిపినట్లు అప్పలస్వామి తెలిపారు.

## పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి



**తాళ్లపూడి,జూన్6,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల పరిధిలో పురోగతిలోఉన్నఇళ్లనిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మండల కార్యాలయంలో గృహ నిర్మాణాలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల గృహాలకు ఒక్కో గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీల గృహ నిర్మాణానికి అధనంగా రూ.50 వేలు, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసిగిరిజనులకు)లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తున్న నేపథ్యంలో ఈ విషయంపై గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. రూఫ్ స్థాయి, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి త్వరగా సంబంధిత ఇల్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాళ్లపూడి మండల పరిధిలో 218 మంది వివిధ దశలలో గృహ నిర్మాణదారులు ఉన్నారని, వీరికి డ్వాక్రా రుణాల ద్వారా 50,000 నుండి లక్ష రూపాయల వరకు విడుదల చేయడం జరుగుతుందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల స్పెషల్ అధికారి వై. అమ్మాజీ ఎంపీడీవో టీబీవీ. రమణ ,ఏపీఎం, హౌసింగ్ ఏ.ఈ. శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వాక్రా యానిమేటర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## తుగ్గలి మండలం తహసిల్దార్ గా ఎస్. రవి



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం తహసిల్దార్ గా ఎస్. రవి ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తుగ్గలి లో తహసిల్దార్ గా పనిచేస్తున్న రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ప్రభుత్వం నియమించారు. దీంతో మంత్రాలయం తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్. రవి ను తుగ్గలి మండలం తహసిల్దార్ గా నియమించారు. తహసిల్దార్ ఎస్. రవి గత సార్వత్రిక ఎన్నికల ముందు తుగ్గలి మండల తహసిల్దార్ గా పనిచేశారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

కమిషన్ సెక్రెటరీ ప్రసన్న వెంకటేష్



**తాళ్లపూడి,జూన్6,ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ ని విజయవాడ ఎస్సి కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సి కమిషన్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ %ౡూ% అనంతరం ఎస్సి కమిషన్ విధి విధానాలపై ఇరువురు చర్చించుకోవడం జరిగింది

# నన్ను లిక్కర్ స్కాంలో ఇరికించాలని చూడటం అనైతికం

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారు..?

ఏఎస్పీ కొల్లు శ్రీనివాస్ తీరు 'సిట్' సిబ్బందికే నచ్చడం లేదు



**జూన్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 'నా కుటుంబంలో లిక్కర్ వల్ల ఇద్దరిని కోల్పోయాను.. ఆ బాధ నాకు తెలుసు.. అందుకే లిక్కర్ అన్నా.. లిక్కర్ బిజినెస్ అన్నా నాకు నచ్చదు.. లిక్కర్ వ్యాపారంలో కోట్లు సంపాదన చేయవచ్చునని చెప్పినా నాకు అవసరం లేదని చెబుతా.. అలాంటిది నన్ను లిక్కర్ స్కాంలో ఇరికించాలని కుట్రలు చేస్తున్నారు.. ఇది దుర్మార్గం. నా చిన్నప్పటి నుంచి సన్నిహితంగా వుండే హైదరాబాద్‌లో కాపురం వున్న వెంకటేష్ కుటుంబాన్ని రెండు రోజులుగా సిట్ అధికారులు తీసుకువెళ్లి హింసించడం అన్యాయం, నాపై తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని ఒత్తిడి తేవడం అనైతికం.. నాకే లిక్కర్‌తో సంబంధం లేనపుడు నాతో తిరిగే వాళ్లను ఎందుకు హింస అంతలా పెడుతున్నారో అర్థం కావడం లేదు.. మీ టార్గెట్ నేనే అయితే వచ్చి అరెస్టు చేసుకోండి.. అంతేగానీ దయచేసి నాతో పాటు వున్న వాళ్లను ఇబ్బంది పెట్టకండి' అంటూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాదులో నివాసముంటున్న తన ఆత్మీయుడు వెంకటేష్, అతని భార్య, ఏడాది వయస్సు వున్న కుమారుడుని సిట్ అధికారులు తమ కార్యాలయంలో బంధించి భయపెడుతున్నారు. నైతిక విలువలున్న ఆ వ్యక్తి పట్ల ఏఎస్పీ శ్రీనివాస్ విచక్షణ కోల్పోయి అనరాని మాటలతో మానసికంగా బాధపెట్టడం, తప్పుడు స్టేట్ మెంట్‌లో సంతకం పెట్టకుంటే ఈ కేసులో కాకున్నా, తన వద్ద ఇన్వెస్టిగేషన్ జరుగుతున్న కేసులు చాలానే వున్నాయని, అందులో నిన్ను ఇరికించి శాశ్వతంగా జైలు జీవతం గడిపేలా చేస్తానని బెదిరించడం వంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. అప్పటికీ అతను అంగీకరించక పోవడంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీకు ఎంత డబ్బులు కావాలన్నా తీసిస్తా, వర్కులు ఇప్పిస్తా, మంచి సంబంధాలు ఏర్పాటు చేయిస్తా ఒక్క సంతకం పెడితే చాలు అని ప్రలోభాలు కూడా పెడుతున్నట్టుగా తనకు తెలిసిందని వివరించారు. అయినా సరే చెవిరెడ్డికి ఏ సంబంధం లేని దాంట్లో సంతకం పెట్టి సంబంధం వున్నట్టు చెబితే అంతకన్నా పాపం మరొకటి వుండదని, ఆ పాపాలు నాకు వద్దు ఈ తప్పుడు పత్రాలపై సంతకం పెట్టను అని వెంకటేష్ అన్న మాటకు ఏఎస్పీ శ్రీనివాస్ సిట్ కార్యాలయంలోని బల్లలను గుద్దుతూ ఆ రూము అంతా ప్రతిధ్వనించేలా అరుస్తూ ఒక భయానక వాతావరణం సృష్టించినట్టు ఆ కార్యాలయ సిబ్బందే చెబుతున్నారని చెవిరెడ్డి స్పష్టం చేశారు. ఇలా అమాయకులను వేధిస్తూ ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి కొల్లు శ్రీనివాస్ ఇదంతా చేస్తున్నారో తెలియడం లేదన్నారు. చెవిరెడ్డిని అరెస్టు చేయాలన్న తపన, తాపత్రయం, చేస్తున్న అరాచకం చూసిన సిట్ కార్యాలయ సిబ్బంది అసహ్యించుకుంటు వున్నారన్న విషయం ఆయన గమనించాలన్నారు. కొల్లు శ్రీనివాస్ తప్పుడు పత్రాలపై సంతకం పెట్టించుకునేందుకు అమాయకులను పెడుతున్న టార్చర్ బాధితులకు కష్టమనిపించినా ప్రకృతి వారిని విడిచిపెట్టదన్న విషయం ఆయన గుర్తుంచుకోవాలన్నారు. వెంకటేష్ కుటుంబ సభ్యులనే కాదు ఆయన వద్ద పనిచేసే చిన్న, చిన్న ఉద్యోగులను కూడా తీసుకువెళ్లి ఇబ్బంది పెట్టడం, ఆ కుటుంబానికి నరకం చూపించడాన్ని సమాజం అంగీకరించదన్నారు. ఎంత మంది అమాయకులను బెదిరించి, కొట్టి సంతకాలు తీసుకున్నా, వీడియోలు రికార్డింగ్ చేయించినా వారు అక్కడ నుంచి బయటకు వచ్చాక నేరుగా న్యాయస్థానంలో జడ్జిగారికి వివరిస్తారన్న విషయం సిట్ అధికారులు గమనించాలన్నారు. చివరగా ఒక్కమాట చెబుతున్నా.. లిక్కర్ స్కాంలో నాకే సంబంధం లేనపుడు నాతోపాటు తిరిగే ఏ ఒక్కరికైనా ఎలా సంబంధం ఉంటుందో ఆలోచించాలన్నారు. అయినా సరే చెవిరెడ్డిని ఈ స్కాంలో ఇరికించాలని, ఎవ్వరినో మెప్పించడానికి అలా చేస్తుంటే మీరు కొట్టాలన్నా, ఇబ్బంది పెట్టాలన్నా, తిట్టాలన్నా కేసులు పెట్టి జైలుపాలు చేయాలన్నా తాను సిద్ధంగానే వున్నానన్నారు. అంతేగానీ చిన్నచిన్న ఉద్యోగుల జీవితాలను నాశనం చేయవద్దని మానసికంగా, శారీరకంగా చంపేయకండని చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 23 వేల వరకు జీతంతో పోస్టులు, స్థానిక అసోసియేషన్‌లను సంప్రదించండి:

మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆర్మీ క్యాంటీన్‌లలో ఉద్యోగావకాశాలను మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా సికింద్రాబాద్ లెటర్ మేరకు అనంతపురం, చిత్తూరు, ఒంగోలు, గిద్దలూరు, గుంటూరు, శ్రీకాకుళం, పలాస క్యాంటీన్లలో అసిస్టెంట్ మేనేజర్, అకౌంటెంట్, సేల్స్ అసిస్టెంట్, ఎలక్ట్రిషియన్ తదితర పోస్టులకు ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీతం 16,500 నుంచి 23,500 రూపాయలు వరకూ ఉంటుందని వివరించారు. వివరాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ ఆర్ ఎం ఎస్ ఎస్ ఎస్ అనుబంధ అసోసియేషన్‌లను సంప్రదించాలని సూచించారు

## ఆరోగ్యమయ సమాజం కోసం యోగాంధ్ర

కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల మండలం నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా శరీర ఆరోగ్యానికి మానసిక సమతుల్యతకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు యోగా భారతదేశంలో రూపుదిద్దుకున్న ప్రాచీన ప్రక్రియ అని దీన్ని ప్రపంచానికి పరిచయం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీని కొనియాడారు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వరకు ఐదు లక్షల మందితో మాస్ యోగ నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా ప్రధానమంత్రి మోదీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని తెలిపారు జిల్లా స్థాయిలో యోగాంధ్ర పేరుతో ఈ నెలను యోగా మహోత్సవంగా జరుపుకుంటున్నామని బహిరంగ ప్రదేశాల్లో యోగా నిర్వహణ ద్వారా ప్రజల్లో ఆసక్తి కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి గంగాధర్ గౌడ్ డి.ఆర్.డి.ఎ పీడి శ్రీనివాసరావు వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు ఆర్డీవో గ్లోరియా తదితర అధికారులు ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ తుషార్ డూడి

పటిష్ట భద్రతా ఏర్పాట్లు, డ్రోన్ నిఘా ఏర్పాట్లు పూర్తి...



**బాపట్ల జూన్ 6 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు బక్రీద్ ఈద్ అల్‌అధా పర్వదినాన్ని శనివారం జూన్ 7 న పురస్కరించుకుని జిల్లాలోని ఈద్గాలు మసీదుల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నట్టు ఎస్పీ తెలిపారు డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం పీస్ కమిటీ సమావేశాల ద్వారా మత పెద్దలతో పరస్పర అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు సోషల్ మీడియా మీద ప్రత్యేక నిఘా అమలు చేస్తున్నామని విద్వేషాలు రేకెత్తించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలు 112 లేదా 100 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని ఎస్పీ తెలిపారు

## సిపిఐ కార్యాలయంలో ఘనంగా భూ పోరాటాల రథసారథి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు111వ జయంతి



**గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమరయోధుడు భూ పోరాటాల రథసారథి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని బీటిపక్కీరప్ప భవనం నందు సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన చంద్ర రాజేశ్వరరావు జయంతి కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు ,సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఎం. వీరభద్ర స్వామి,సహాయ కార్యదర్శి మహేష్,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప మరియు సిపిఐ పార్టీ బృందం మరియు ఏఐటియుసి,రైతు సంఘం, ప్రజానాట్యమండలి నాయకులు కార్యకర్తలు పాల్గొని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి ఎం. వీరభద్ర స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భూ పోరాటాల రథసారథి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు కృష్ణాజిల్లాలోని పల్లె మంగళాపురం రైతుబిడ్డగా జన్మించి బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి వివిధ రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించి పార్టీ విస్తరింపజేసి, పార్టీ నిర్మాణం కోసం ఆయన యవదాస్తిని వినియోగించి మహనీయుడని,ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి జాతీయ రాజకీయ రంగాలలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సోషలిస్టు ప్రపంచంలోనే అరుదైన గర్వాన్ని సంపాదించు కున్న నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని ఆయన సేవలను కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్,సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, సిఐటియు మండల అధ్యక్షులు కార్యదర్శులు తలారి సురేష్,ఈశ్వరయ్య, రైతు సంఘం నాయకులు ఉమర్ భాష,ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, సిపిఐ శాఖ కార్యదర్శి డైమండ్ నూర్, మల్లయ్య, చితాంబరము, నాగేంద్ర,బాలకృష్ణ,వంశి, సీనియర్ నాయకులు చల్లా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి ఐద్వా




**గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా పేరూరు పంచాయతీ ఏడు గుర్రాల పల్లెలో ఉంటున్న తొమ్మిదో తరగతి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా గుంతకల్లు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నందు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి. జ్యోతి,కార్యదర్శి బి.రంగమ్మ మాట్లాడుతూ మన జిల్లాలో రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలు పైన దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నా యి,వీటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు,పోలీసు అధికారు లు నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితి నిన్నటి దినమున వెలుగులోకి వచ్చిన దారుణం దళిత మైనర్ బాలికపై ఆరు నెలల పాటు అత్యాచారానికి గురి అయింది. అంటే ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల సమాజం లో ఉన్నామా లేక అడవులలో ఉన్నామా అర్థం కాని పరిస్థితి ఒకే ఊరిలో ఇంత దారుణం జరుగుతున్న ప్రభుత్వం దృష్టికి పోలేదంటే పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తున్నట్లు అని ప్రశ్నించారు.ఆ బాలిక కుటుంబంలో తండ్రి చనిపో యాడు తల్లి మతిస్థిందులేని పరిస్థితిలో ఉన్న ఆ అమ్మాయి హై స్కూల్ కి వెళ్లి చదువుకుం టుందంటే ఆ అమ్మాయికి చదువు పట్ల ఎంత శ్రద్ధ ఉంద నేది మనకు అర్థం అవుతుంది. అందులోనూ దళితురాలు ఆ గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధు లు ఆ కుటుంబాన్ని చేరదీసి మానవత్వం చాటుకోవాల్సిన పరిస్థితి ఉంది.ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వము ఈ అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి అమ్మాయిలకు రక్షణ కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జయమ్మ, షాకిర,సరస్వతి,ఆదిలక్ష్మి, చిన్న లక్ష్మి,ప్రభావతి,సాయి, రామలక్ష్మి,హుస్సేన్ బి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి రెండు మేకల మృతి



**ప్రజా జ్యోతి (బూర్జ)** మండలంలోని లచ్చయ్యపేట గ్రామానికి చెందిన దాసరి తాతారావు.దాసర నీలం.దాసరి నాయుడుకు సంబంధించిన మేకలు ఉప్పిన వలస గ్రామ పరిసరాలలో మేపుతుండగా శుక్రవారం సాయంత్రం పడిన చిన్నపాటి వర్షానికి మేకల మంద పైన పిడుగు పడింది పిడుగుపాటుకు రెండు మేకలు మృతి చెందయని వారు తెలియజేశారు

## తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య మృతి పార్టీకి తీరని లోటు

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి





**బద్వేల్ జూన్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, ఈరోజు తెల్లవారుజామున ఆకస్మికంగా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డి.సీ. గోవిందరెడ్డి గారు వెంకటసుబ్బయ్య గారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య గారి మృతి పార్టీకి తీరనిలోటన్నారు, పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసే యువ నాయకుడిని మేం కోల్పోయామని ఇంత చిన్న వయసులో ఆయన మరణించడం హృదయాన్ని కలచివేసిందన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు, పార్టీ తరఫున వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెన్న కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కల మిట్ట దగ్గర రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**(ప్రజా జ్యోతి) రిపోర్టర్ వెల్దుర్తి** దుర్గ (36) శివ మరియు వైష్ణవి %ణ/రా% రామాంజనేయులు ఇద్దరు మహిళలు ద్విచక్ర వాహనం మీద అంతపురం నుంచి వెలుగోడు సమీపంలో రేగడ గూడూరు కి వెళుతుండగా వెల్దుర్తి సమీపంలో నక్కల మిట్ట దగ్గర ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో వైష్ణవి అక్కడనే మరణించడం జరిగినది దుర్గ అనే మహిళలకు స్వల్పంగా గాయాలు అయ్యాయి వారిని వెల్దుర్తి పోలీసు వారు విచారించి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి తరలించారు

## వెల్దుర్తి మండలం కలువుట్ల గ్రామం సచివాలయం - 2 పరిధిలో సిద్ధన గట్టు గ్రామం కిషోరి బాలికల వికాసం





**(ప్రజా జ్యోతి) రిపోర్టర్ వెల్దుర్తి** వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామం సచివాలయం-2 పరిధిలో సిద్ధన గట్టు గ్రామం కిషోరి బాలికల వికాసం వేసవికాలం ప్రోగ్రాం సందర్భంగా వెల్దుర్తి %×జణా% ప్రాజెక్ట్ రామళ్లకోట సెక్టార్లో %జణూా% లుక్ సార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది కిషోరి వికాస బాలికలు ధైర్యంగా ఉండాలి చిన్న వయసులో పెళ్లి చేయడం వలన చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది కనీసం 18 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహం చేయాలి చిన్న వయసులో ఎక్కడైనా పెళ్లి చేస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలి ప్రతి ఒక్కరూ ఫోక్సు చట్టం గురించి తెలుసుకోవాలి ఉన్నత చదువులు చదవడం వలన ప్రతి ఉద్యోగానికి పోటీపడి అవకాశాలు కల్పించుకోవచ్చు మహిళ భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుంది మహిళలు పురుషులు అనే భేదం లేకుండా ప్రతి స్వయం ఉపాధిలో ఉపాధి పొందొచ్చు ప్రతి పరిశ్రమల్లో ఉద్యోగాలు చేయవచ్చు మహిళలకు ప్రతి వాటిలో సమాన హక్కుగా చూసుకోవాలి.

సూపర్వైజర్ మేడం %ూా%. శ్రీదేవి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీదేవి జాష్టవి శాంతమ్మ వెంకటేశ్వరమ్మ కామేశ్వరమ్మ కిషోరి వికాస్ బాలికలు మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బక్రీద్ పర్వదినం వేళ పటిష్ట భద్రతా చర్యలు

- అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు చేపట్టండి
- శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోండి
- జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం జూన్ 6 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. అంతేకాకుండా... అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా మరియు పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచామని... సైబర్ విభాగం పోలీసులు 24ఐ7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య & పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ పనులు వేగంగా చేయాలి

- త్వరితగతిన ఏర్పాట్లు చేపట్టాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం, జూన్ 06 :** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం రాత్రి పగలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవం కోసం అన్ని రకాల పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. గార్డెన్ డిజైన్ నాణ్యతగా చేయాలని, అందులో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ లో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం చకచకా పెయింటింగ్, కలర్ కోడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. భవనం లోపల మధ్యలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, చూసేందుకు మంచిగా కనిపించాలన్నారు. భవనంలో అవసరం లేని మెటీరియల్ ని తొలగించాలని, ప్లంబింగ్ చేయాలని, టాయ్ లెట్స్ లోపల కూడా పెయింటింగ్ పూర్తి అవ్వాలన్నారు. ప్రతి గదికి అదనపు లైట్స్ ఏర్పాటు చేసి రాత్రిపూట కూడా పని చేయించాలన్నారు. చిన్నచిన్న ఫర్నిచర్ మరమ్మతులు చేయించాలని, అవసరమైన ఖర్చు చేయడానికి, ఉపయోగపడే వస్తువులను ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, క్లీనింగ్ పూర్తిచేయాలని, గ్రౌండ్ ఫ్లోర్ బయట కూడా పెయింటింగ్ చేయించాలన్నారు. అవసరమైన ఏతలను నియమించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి డిఈలు బాల కాటమయ్య, పద్మనాభ రెడ్డి, ఏఈలు కోటేశ్వర్ రెడ్డి, వై.కావ్య, ఎం.కావ్య, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.





# చింతకుంట మధు పై దాడి అప్రజాస్వామికం

ఫిర్యాదు తీసుకునేందుకు ఎస్ఐ భయపడితే ఎలా
నగర మేయర్ మహమ్మద్ వసీంలిఅనంత చంద్రారెడ్డి

**అనంతపురం జూన్ 6:** జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధు పై టీడీపీ నేతలు దాడి చేయడం అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం అనంత చంద్రారెడ్డి ఖండించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై శుక్రవారం టీడీపీ నేతలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, బాధితులు చింతకుంట మధుతోపాటు వైసీపీ నేతలతో కలిసి వన్ టౌన్ 4వ పోలీసు స్టేషన్ లో దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం అనంత చంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని 39వ డివిజన్ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో తనతో పాటు స్థానిక కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారన్నారు.అయితే కార్యక్రమం.పూర్తి అయిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు టీడీపీ పాలనలో వైసీపీ కార్పొరేటర్లు ఎలా అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారని సచివాలయ సిబ్బందిని దూషిస్తూ కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధుపై మూకుమ్మడిగా దాడి చేయడం కూటమి పాలనలో అరాచకాలకు నిదర్శనం అన్నారు. దాడి ఘటన తర్వాత 4వ పోలీస్ స్టేషన్ సిఐ కి ఫోన్ చేస్తే తాను లీవ్ లో ఉన్నాను ఎస్ఐ ను కలవమన్నారని,ఎస్ఐకు ఫోన్ చేస్తే స్టేషన్ కు రమ్మన్నారని తాము వెళ్లే భోజనం చేస్తున్నారన్నారు. 50నిమిషాలు గడిచినా ఎస్ఐ భోజనం చేస్తునే ఉన్నారని ఫిర్యాదు తీసుకునేందుకు భయపడితే ఎస్ఐ ఇక ఉద్యోగం ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరం ప్రశాంతంగా ఉండేదని,అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఏనాడు కబ్జాలు, దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు. నేడు కూటమి పాలనలో నగరంలో అరచకాలు అధికమయ్యాయని గత మూడు రోజులుగా ప్రధాన పత్రికలలో వస్తున్న వార్తలే ఇందుకు నిదర్శనం అన్నారు .ఇటీవల తన ఛాంబర్ లోకి సైతం టీడీపీ నేతలు దౌర్జన్యంగా ప్రవేశిస్తే ఎస్పీ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, నాడు ఎస్పీ కఠినంగా వ్యవహరించి ఉంటే నేడు ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కాదన్నారు. చింతకుంట మధు పై దాడి చేసిన భాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బాధితుడు చింతకుంట మధు మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ వసీం పాల్గొని వెళ్లిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు మోహన్ కుమార్,అఖిల్,వి ఆర్ కానిస్టేబుల్ నరేంద్ర లతో పాటు 10 మంది వచ్చి మా ప్రభుత్వంలో మీరు ఎలా కార్యక్రమాలు చేస్తారని మూకుమ్మడిగా దాడి చేశారన్నారు.భాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర మాట్లాడుతూ నగరంలో గతంలో ఎందరో ఎమ్మెల్యేలుగా పనిచేసారని,ఏ ఎమ్మెల్యే కూడా ప్రస్తుత ఎమ్మెల్యే లాగా దాడులు,దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు.అధికారిక కార్యక్రమంలో మేయర్ తోపాటు తన తల్లి అనారోగ్యం వల్ల ఆమె కుమారుడు పాల్గొంటే టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారన్నారు.కమిషనర్ సైతం కార్పొరేటర్లను పక్కన పెట్టి టీడీపీ నేతలతో అధికారిక కార్యక్రమాలు చేయించాలని చెప్తుతుండడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలను ప్రజల పక్షాన వైసీపీ తరపున పోరాడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,వైసీపీ నేతలు పాల్గొన్నారు.





# నాట్య శిక్షణ మన భారతీయ సంస్కృతి

నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు.

**ధర్మవరం జూన్ 6:** నాట్య శిక్షణలు భారతీయ సంస్కృతికి పునాదులు అని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ వారి ఆధ్వర్యంలో డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలు, 45 రోజులు వేసవి నాట్య శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అడ హాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, ఆనంద, కోసేరు స్వామి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రాచీన భరతనాట్య కళా ప్రావిణ్యం గురించి అవగాహన పొందుతూ విద్యార్థుల ప్రదర్శనలను ఇవ్వడం అనేది గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. చదువుతోపాటు భారతీయ కళలను కూడా నేటి తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమం నాటి గురువులు బాబు బాలాజీ కమలా బాలాజీ రామ లలిత్య శిశు బృందం 55 మంది విద్యార్థులు కేవలం 45 రోజులలో నేర్చుకున్న కూచిపూడి భరతనాట్య జానపద నాట్యాలను ప్రదర్శించి అందరి మన్ననను పొందడం జరగడం నిజంగా సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ జ్ఞాపికలను అందజేశారు.




## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఘన స్వాగతం పలికారు



**పుట్టపర్తి, జూన్ 5:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ జిల్లాలో రెండు రోజులు పర్యటనల భాగంగా గురువారం సాయంత్రం సమయంలో బెంగళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి పాలసముద్రంలోని నాసిన్ అతిథిగృహమునకు కేంద్రమంత్రి చేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ వి. రత్న పాల్గొన్నారు. శుక్రవారం రోజు కేంద్ర మంత్రివర్యులు నాసిన్ కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. కేంద్ర ఆర్థిక మంత్రి తో పాటు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవులు గారు పాల్గొంటారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, ఎంపీ పార్థసారథి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొంటారు.

## నిర్మలా సీతారామన్ కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





**పుట్టపర్తి జూన్ 6:** శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం వద్దనున్న నాసిన్ కేంద్రంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ గారిని శుక్రవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక %ఁ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి నంది విగ్రహాన్ని, పుష్పగుచ్ఛంను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత , హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథిపాల్గొన్నారు.

## ఇండియన్ మ్యారీ టైం యూనివర్సిటీ లో ర్యాంకు సాధించిన అనపర్తి విద్యార్థిని



**తూర్పుగోదావరి జిల్లా :** ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ వారు నిర్వహించిన అడ్మిషన్ యూజీ టెక్నికల్ కోర్సెస్ (బిటెక్ ,బిఎస్ బిఎస్ఎస్ ప్రోగ్రాం 2025) కు అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని పందిరి హంసిక ఆల్ ఇండియా ర్యాంకు 8048 సాధించినది ఈమె జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి మరియు జి బి ఆర్ లెర్నింగ్ ట్రీ ప్రిన్సిపల్ పివి భారతీల కుమార్తె యూనివర్సిటీలో మంచి ర్యాంకు తో క్వాలిఫై అయినందుకు కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు, డైరెక్టర్లు బి రత్నారెడ్డి, డివిఆర్‌వి పాపిరెడ్డి, కె. హరినాధ రెడ్డి, జి. జగన్నాధరెడ్డి, డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వీ అబ్బాయి రెడ్డి అభినందనలు తెలియజేసినారు

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా** రంగంపేట ఎంపీడీఓ కార్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రం - కలవచర్ల వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అవగాహన సదస్సు లో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, రంగంపేట మండల, రంగంపేట గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోనికి చేరుకుంటున్న జననియాత్ర




**కర్నూలు :** మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒయాసిస్ ఫెర్టిలిటీ చేపట్టిన "జనని యాత్ర" ఆదోని చేరుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉచిత ఫెర్టిలిటీ అవగాహన క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. మొబైల్ ఫెర్టిలిటీ బస్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రతిష్ఠాత్మకమైన ఆరోగ్య సేవల్ని అందించడంలో ఒయాసిస్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా డా. ఎ. మధుసూదన్ మాట్లాడుతూ... "ఒయా సిస్ ఫెర్టిలిటీ నిర్వహిస్తున్న 'జనని యాత్ర' అనే ఈ గొప్ప కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఉచితంగా ఫెర్టిలిటీ సలహాలు, రక్తపరీక్షలు గ్రామీణ ప్రజలకు అందించడం ఎంతో అభినందనీయం. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో జనన రేటు తగ్గిపోతున్న విషయంపై స్పందించారు. ఆయన చెప్పినట్లే, జనాభాలో యువత తగ్గిపోతూ వృద్ధుల సంఖ్య పెరగడం సమస్యగా మారవచ్చు.ఈ పరిస్థితుల్లో ఒయాసిస్ ఫెర్టిలిటీ చేపట్టిన జనని యాత్ర క్యాంప్, ఫెర్టిలిటీపై ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన వారికి సకాలంలో వైద్య సేవలు అందించడం చాలా కీలకమైంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ గ్రామీణ ప్రజలకు సైన్సు ఆధారిత ఫెర్టిలిటీ సేవలు అందించేందుకు చేసిన ఈ గొప్ప ప్రయత్నానికి నా శుభాకాంక్షలు. ఇంకా చాలా ప్రాంతాలకు ఈ సేవలు చేరాలన్నది నా ఆకాంక్ష." అని అన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డా. కృష్ణ చైతన్య మాట్లాడుతూ... "ఈ క్యాంప్‌ను మేము మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించాం. గత 30 రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని 30కి పైగా పట్టణాలలో యాత్ర జరిపాము. దాదాపు 700 మందికిపైగా దంపతులకు ఉచిత సలహాలు, బ్లడ్ టెస్టులు, కౌన్సెలింగ్ అందించాము. పట్టణ ప్రాంతాల్లో ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉండటంతో, ఈ క్యాంప్ ఎంతో అవసరమైంది."కర్నూలు ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ..."ఇప్పటి పరిస్థితుల్లో వందలాది దంపతులు ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడుతు న్నారు. ముఖ్యంగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో, తెలియకపోవడం వల్ల, సదుపాయాల లేకపోవడం వల్ల వారు విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. అందుకే జనని యాత్ర ద్వారా మేము ప్రజలలో అవగాహన కల్పించడం, సైంటిఫిక్ ఫెర్టిలిటీ ట్రీట్మెంట్స్ గురించి చెప్పడం, స్టిగ్మాను తొలగించడం మా ప్రధాన లక్ష్యం. ప్రజల నుంచి, అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి మంచి స్పందన అందుతోంది." అని తెలిపారు. 2009లో స్థాపించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా 19 నగరాల్లో 31 సెంటర్లతో విస్తరించి ఉంది. ఇప్పటివరకు 1,00,000 మందికిపైగా శిశువులు కొత్త ప్రపంచంలోకి తీసుకొచ్చింది. ఎంఈ, ఎజఎ, ఎఊఎ, పురుషుల వంధ్యత్వం, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి అన్ని సేవల్ని అందిస్తుంది. సాంకేతికంగా ఆధునికంగా ఉండే ఈ సంస్థ, పారదర్శకత, కేర్, శాస్త్రీయ వైద్య సేవలతో ప్రజలకు సేవలందించడంలో ముందు చెప్పుకుంటోంది

# కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా చెప్పని ఈటల

**హైదరాబాద్ :** క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం ప్రారంభించామని.. నిధుల విడుదల తప్ప ఇతర విషయాల్లో ఆర్థిక శాఖ ప్రమేయం లేదని కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు 113వ సాక్షిగా హాజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో మొదట అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన తర్వాత పలు ప్రశ్నలు అడిగారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు చేయాలని టెక్నికల్ టీం రిపోర్టుల ఆధారంగా సబ్ కమిటీ సిఫారసు చేసుందని తెలిపారు. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆ తర్వాత . మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని ఈటల తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలే దని.. అందుకే 150 నుంచి 148 కుదించామన్నారు. మూడు బ్యారేజీలు ఎవరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నారన్న కాళేశ్వరం కమిషన్ మరోసారి అడదడంతో.. క్యాబినెట్ నిర్ణయం తీసుకుందనిచెప్పారు. ప్రాజెక్టు రీ డిజైన్ ఎందుకు చేయాల్సి వచ్చిందో ఈటల చెప్పారు. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో సీఎం కేసీఆర్ సబ్ కమిటీ వేశారని ..హరీష్ రావు చైర్మన్‌గా సబ్ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నామమన్నారు.ఎక్స్‌పర్ట్ కమిటీ, టెక్నికల్ కమిటీ, సబ్ కమిటీ నిర్ణయం మేరకు రీ డిజైన్ జరిగిందని తెలిపారు. రీ డిజైన్ చేయడానికి సబ్ కమిటీ సంతకం చేసిందని తెలిపారు. మూడు బ్యారేజీలు అక్కడ



కట్టకూడదని టెక్నికల్ కమిటీ రిపోర్టు ఇచ్చిందా అని కమిషన్ ప్రశ్నించడంతో.. టెక్నికల్ కమిటీ చాలా రిపోర్టులు ఇచ్చాయి.. ఫైనల్‌గా మూడు బ్యారేజీల నిర్మాణం నిర్ణయం క్యాబినెట్ తీసుకుందని స్పష్టం చేశారు. ఆఖరీ కోసం 597. 45 లక్షలు వ్యాప్కోస్ సంస్థకు ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన విషయం తనకు తెలియదన్నారు. డిపిఆర్ అప్రూవల్ సహా అన్ని అనుమతులు క్యాబినెట్లో తీసుకున్నామని నిధుల సమీకరణ, లోన్స్ కోసం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఫైనాన్సు పరిధిలోకి కార్పొరేషన్ రాదని ఈటల తెలిపారు. కార్పొరేషన్ నుంచి నిధులను కలెక్షన్ చేసి లోన్స్ రీపేమెంట్ చేయాలని అనుకున్నాంమన్నారు. కానీ కార్పొరేషన్ ద్వారా నిధుల కలెక్షన్ కాలేదన్నారు.నిధుల విడుదల అంతా కార్పొరేషన్ ద్వారానే జరిగాయి ఆర్థిక శాఖకు సంబంధం లేదని తెలిపారు. 2016 తమ్మిడిహట్టి ప్రాజెక్ట్ అంచనా రూ.16,500 కోట్లు.. ఆ తర్వాత తమ్మిడిహట్టి అంచనా రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టారు. ఆ తర్వాత కాళేశ్వరం అంచనా రూ.82 వేల కోట్లకు పెరిగిందని.. తుమ్మడిహట్టి ద్వారా నీటి అవసరాలు తీరవని అచిఅ రిపోర్టుతో.. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరడంతోనే కాళేశ్వరం ఎంపిక జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయవద్దు.. విచారణ పూర్తి చేయాలని.. ఇప్పటికే ఏడాదిన్న కాలం వృదా చేశారు... కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా ఎక్కడ అవినీతి జరిగిందో బయటపెట్టాలని ఈటల డిమాండ్ చేశారు.

**గంటన్నర పాటు సాగిన విచారణ**

మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. కమిషన్ ముందు 113వ సాక్షిగా ఆయన హాజరయ్యారు. అయితే, తొలుత ఓపెన్ కోర్టులో ఈటల రాజేందర్ తో అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన కమిషన్.. ఆ తరువాత ఆయన్ను 19 ప్రశ్నలు అడిగింది. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ పలు అంశాలకు సంబంధించి ఈటలపై ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు గంటన్నర పాటు కాళేశ్వరం కమిషన్ ఈటలను విచారించింది.

# బడిబాటను విజయవంతం చేయాలి

**కరీంనగర్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. శుక్రవారం నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు




ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంకు కృతజ్ఞతలు
## టీ.పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.

**జగిత్యాల :** రాష్ట్ర కేబినెట్ నిర్ణయాల పట్ల తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు,పెన్షనర్ల డిమాండ్లపై స్పందించిన ముఖ్యమంత్రి రెవెన్యూ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు,త్రి సభ్య కమిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఉద్యోగులకు,పెన్షనర్లకు 2 డి.ఏలు ఒకటి తక్షణమే,రెండోది 6మాసాల్లో ఇవ్వనుందన్నారు.ఇదే కాకుండా ఉద్యోగుల,పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా రూ.700 కోట్లకు తక్కువ కాకుండా క్లియర్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపిందన్నారు. ఉద్యోగుల,పెన్షనర్ల హెల్త్ స్కీం కోసం ట్రస్టు ను ఏర్పాటు చేయాలనే టీ.ఈ.జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని,ఆ మేరకు మెరుగైన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించారన్నారు.ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను,తిరిగి సొంత జిల్లాలకు బదిలీలకు ఒప్పుకున్నారన్నారు.పెన్షనర్ల పెండింగ్ ప్రయోజనాల ను ముంద స్తుగా వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,నారాయణ,పబ్బా శివానందం,రాజ్ మోహన్, బి.రాజేశ్వర్, వి.ప్రభాకర్ రావు,దేవేందర్ రావు,విజయ లక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ భద్రత కొరకే ఇన్సూరెన్సులు

**ఇ – శ్రమ్ కార్డు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగం**

**ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**

**మెట్ పల్లి :** భవిష్యత్ భద్రత కొరకే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ ఇన్సూరెన్సులు చేయించినట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉపయోగం,దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారు. వీరికి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవు. ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా గ్రాట్యుటీ అంటేనే తెలియదు. ఇటువంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ-శ్రమ్ కార్డ్ అని అన్నారు దీని ద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు.కేవలం ఇన్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు, కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కిందఅందుకోవచ్చు అని, కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజేఐజేయు ప్రింట్ మీడియా సభ్యులందరికీ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగ సందర్భంగా భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** శనివారం జరగబోయే బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో ,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్. ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడితే చర్యలు

**ఫిట్ నెస్ లేని వాహనాలను సిజ్ చేస్తాం**

**జగిత్యాల డీటీఓ భద్రు నాయక్**

**జగిత్యాల :** డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి భద్రు నాయక్ అన్నారు.శుక్రవారం డీటీఓ భద్రునాయక్ విలేకరులతో మాట్లాడుతూ మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రయివేట్ స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు.పాఠశాలలు ప్రారంభం కాకముందేగడువులోగా ప్రయివేట్ పాఠశాలల బస్సులను విధిగా ఫిట్ నెస్ చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు.నేటి వరకు ఇంకా 170 బస్సులు ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు.ఫిట్ నెస్ ఉంటేనే బస్సులను రోడ్లపై తిప్పాలని లేనట్లయితే వాటిని సిజ్ చేస్తామని డీటీ ఓ హెచ్చరించారు.15 ఏళ్ళు దాటినా బస్సులకు ఫిట్ నెస్ నిరకరిస్తున్నామని భద్రు నాయక్ తెలిపారు.ప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరని పేర్కొన్నారు. స్కూల్ బస్సులు రుట్లలోకి వెళ్తే డ్రైవర్ కేవలం డ్రైవింగ్ మాత్రమే చేయాలనీ పేరెంట్స్ కు స్కూల్ సమాచారం బస్సు అటెండరే మాట్లాడాలని, పిల్లల విషయంలో బాధ్యత అటెండర్దేనని స్పష్టం చేశారు.డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని,వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని,ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి స్కూల్ బస్సులో ఉండాలని డీటీఓ సూచించారు. డ్రైవర్ల వయస్సు 60 ఏళ్ల లోపు ఉండి, హెవీ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.పిల్లలు బస్సు ఎక్కేప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలన్నారు.నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై కొరడా జూలిపిస్తామని భద్రునాయక్ హెచ్చరించారు.త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తామని డీటీఓ తెలిపారు.

## 3మట్టి పోషకాలకనుగుణంగా పంటలు వేసుకోవాలి

**పొలాస వ్యవసాయ శాస్త్రవెత్తలు రవి, స్వాతి**

**జగిత్యాల :** మట్టి పోషకాలకు అనుగుణంగా పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు రైతులకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పొలాస వ్యవసాయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి, డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షలు నిర్వహించడం, పంటల సస్యరక్షణ ఏ విధంగా చేపట్టాలి ,చీడపీడ నివారణ కొరకు అధిక రసాయనాలను వాడవద్దన్నారు.ఇష్టం వచ్చినట్లు రసాయనాలను పంటలలో పిచికారి చేయొద్దని వారు రైతులకు అవగాహనా కల్పించారు.శాస్త్రవెత్తలు సూచించిన విధంగా రైతులు నడుచుకోవాలని, మట్టి నమూనాల ప్రకారం ఏ ఏ పంటలు వేయాలో తెలుసుకుని వేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బుగ్గారం మండల వ్యవసాయ అధికారిణి అక్షిత రైతులకు సూచించారు.

# ఉదయాన్నే ఈ రెండు తింటే చాలు.. ఆసుపత్రికి వెళ్లాల్సిన పనే ఉండదంట.



మార్కెట్లో వివిధ రకాల ఖరీదైన డ్రై ఫ్రూట్స్ అందుబాటులో ఉన్నాయి. అదే సమయంలో, ఏ డ్రై ఫ్రూట్ మనకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో..? అనే విషయంలో ఎల్లప్పుడూ గందరగోళంగా ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆహారంతో పాటు, మెరుగైన ఆరోగ్యం కోసం ప్రతిరోజూ డ్రై ఫ్రూట్స్ తినడం మంచిదంటున్నారు వైద్య నిపుణులు.. పోషకాలు సమృద్ధిగా ఉన్న డ్రై ఫ్రూట్స్ విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల, ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తినడం వల్ల శరీరానికి పూర్తి పోషణ లభిస్తుంది.. రోజంతా శక్తిని నిర్వహిస్తుంది. కానీ ఏ డ్రై ఫ్రూట్స్ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయనే దానిపై ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. అన్ని మంచివే అయినప్పటికీ.. బాదం, వాల్‌నట్స్ సూపర్ డ్రై ఫ్రూట్స్ అని నిపుణులు చెబుతున్నారు. బాదం – వాల్‌నట్స్ రోజూ తినడం వల్ల మీ మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది.. ఇవి అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి.

బాదం.. బాదం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాలు అధికంగా ఉండే బాదంలో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ఉదయం దీనిని తినడం వల్ల మీకు పోషకాలు లభిస్తాయి. బాదంను రాత్రిపూట నానబెట్టి ఉదయం తినడం మంచిది. ప్రతిరోజూ 5 నుంచి 6 బాదం తినడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీని రోజువారీ వినియోగం మెదడు పనితీరు, పదునైన జ్ఞాపకశక్తి.. ఏకాగ్రత శక్తిని మెరుగుపరుస్తుంది. దీనితో పాటు, బాదం మీ గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.. శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్ మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. మెదడు ఆకారంలో ఉండే వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.. ఇవి మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దీనితో పాటు, వాల్‌నట్స్ తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో 1 నుండి 2 వాల్‌నట్స్ తినడం మంచిది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా, ఇది కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.


ముఖ్యమైన విషయం ఏంటంటే.. బాదం పప్పులను రాత్రంతా నానబెట్టిన తర్వాత తినడం మంచిది. దీనితో పాటు, ఉదయం బాదంపప్పు తొక్కను తొలగించి తినాలి.. తద్వారా ఎంజైమ్‌లు బాగా సక్రియం చేయబడతాయి. మరోవైపు, వాల్‌నట్‌లను కూడా నానబెట్టిన తర్వాత తింటే, జీర్ణక్రియ – పోషణకు మంచిది. దీనితో పాటు, ప్రతిరోజూ 5 నుంచి 6 బాదంపప్పులు.. 1 నుంచి 2 వాల్‌నట్‌లు తినాలి. ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడం లేదా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి.

# అన్ని రోగాలకి ఒక్కటే పరిష్కారం..




గ్రీన్ టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన పానీయం. గ్రీన్ టీలో ముఖ్యంగా పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. గ్రీన్ టీ అనగానే సాధారణంగా కొవ్వును కరిగించుకోవటానికి వాడతారు అని తెలుసు. కానీ, గ్రీన్ టీ మన శరీరానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందని, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ వల్ల కలిగే ఎక్కువగా అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ వల్లే వస్తాయి. ఇవి మీ బాడీని ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి రక్షిస్తాయి. గ్రీన్ టీ రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. గ్రీన్ టీకి శరీరంలోని క్రొవ్వు, రక్తపీడనాన్ని తగ్గించే శక్తి వుంది. గ్రీన్ టీ కాంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె సంబంధిత వ్యాధులను రాకుండా ఆపుతుంది. గ్రీన్ టీ త్వరగా బరువు తగ్గటానికి అద్భుతంగా పనిచేస్తుంది. గ్రీన్ టీ తాగటం వల్ల మెదడుకు మంచిది, మతిమరుపు రాకుండా చేస్తుంది. కీళ్లనొప్పులతో బాధ పడేవారికి గ్రీన్ టీ చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి రోజు ఒక కప్పు గ్రీన్ టీ తాగటం వలన ఒత్తిడి నుండి ఉపశమనాన్ని పొందవచ్చు. గ్రీన్ టీలో ఎల్ థయమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడిని కంట్రోల్ చేస్తుంది. రోజుకు ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల ఆందోళన తగ్గుతుంది. గ్రీన్ టీ తాగితే అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల న్యూరోడీజెనరేటివ్ సమస్యలు రావు. అల్జీమర్స్ ప్రమాదం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఎముకలను బలంగా మార్చడంలో గ్రీన్ టీ సహాయపడుతుంది. గ్రీన్ టీ తాగితే ఆస్టియోపోరోసిస్ రిస్క్ తగ్గుతుంది. కీళ్ల నొప్పులు మాయం అవుతాయి. ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల జీవిత కాలం పెరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫాలీ ఫినాల్స్ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇవి యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ కరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుంది. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గ్రీన్ టీలోని పోషకాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. గ్రీన్ టీ తాగడం వల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గ్రీన్‌టీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఇన్సులిన్ ఉత్పత్తిని స్థిరంగా ఉంచుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల వేగంగా, సులభంగా బరువు తగ్గొచ్చు. గ్రీన్‌టీలోని కెటాచిన్లు చెడు కొవ్వును కరిగిస్తాయి. గ్రీన్ టీ తాగితే కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల బీపీ కంట్రోల్ అవుతుంది. గ్రీన్ టీ తాగితే రక్తప్రసరణ బాగా అవుతుంది. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది.

# బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవాలని అనుకుంటున్నారా?



నేటి తరంలో అధిక బరువు సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఈ వ్యాసం 6 కిలోల బరువు తగ్గడానికి సహాయపడే 6 సమర్థవంతమైన వ్యాయామాలను వివరిస్తుంది. జంపింగ్ జాక్స్, పుష్-అప్స్, హై నీస్, స్క్వాట్స్, బర్పీస్, మౌంటెన్ క్లైంబర్స్ వంటి వ్యాయామాలు బొడ్డు కొవ్వును తగ్గించి, శరీరారోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నేటి యుగంలో క్రమరహిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, డెస్క్ ఉద్యోగాలు, అనేక ఇతర కారణాల వల్ల, చిన్న వయస్సులోనే బరువు పెరిగే సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. బరువు పెరగడంతో పాటు, చాలా మంది తమ పొట్ట, అంటే బొడ్డు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. పెరిగిన బరువు, బొడ్డు కొవ్వును తగ్గించడానికి ప్రజలు వివిధ రకాల నివారణల కోసం వెతుకుతారు. జంపింగ్ జాక్స్: జంపింగ్ జాక్స్ అనేది మొత్తం శరీరం జీవక్రియను వేగవంతం చేసే, కొవ్వును వేగంగా కాల్చే వ్యాయామం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతిరోజూ కేవలం 10 నిమిషాలు జంపింగ్ జాక్స్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల 100 నుండి 150 కేలరీలు బర్న్ అవుతాయి. పుష్-అప్స్: ఫిట్‌నెస్ ట్రైనర్ల ప్రకారం.. పుష్-అప్ వ్యాయామం ప్రధానంగా బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఛాతీ భుజాలను కూడా టోన్ చేస్తుంది. డెస్క్ ఉద్యోగాలు చేసే వ్యక్తులు ప్రధానంగా ప్రతిరోజూ 10 నిమిషాలు పుష్-అప్ వ్యాయామాలు చేయాలి. ఈ వ్యాయామం చేయడం వల్ల 100 కేలరీలు తగ్గుతాయి. హై నీస్: ఈ వ్యాయామం కడుపు, తొడ కొవ్వును వేగంగా తగ్గిస్తుంది. ప్రతిరోజూ 20 నుండి 25 నిమిషాలు హై మోకాలి వ్యాయామం చేయడం వల్ల 200 నుండి 300 కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు అంటున్నారు. హై మోకాలి వ్యాయామం కార్డియోలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. స్క్వాట్స్: స్క్వాట్స్ తొడ, పిరుదులు, కడుపు కొవ్వును తగ్గిస్తాయి. ఈ వ్యాయామం జీవక్రియను వేగవంతం చేస్తుంది, ఇది బొడ్డు కొవ్వును కరిగించడాన్ని సులభతరం చేస్తుంది. రోజుకు 10 నిమిషాలు స్క్వాట్స్ చేయడం వల్ల 150 కేలరీల వరకు తగ్గుతుంది. కానీ స్క్వాట్స్ చేసే ముందు వేడెక్కడం ముఖ్యం అని గుర్తుంచుకోండి. బర్పీస్: బర్పీ వ్యాయామం శరీరం కోర్ బలం, స్టామినాను పెంచుతుంది. ప్రతిరోజూ కేవలం 5 నుండి 7 నిమిషాలు బర్పీ వ్యాయామాలు చేయడం వల్ల 300 కేలరీల వరకు ఖర్చవుతుంది. ఇది కడుపు, తుంటి కొవ్వును తగ్గిస్తుంది. ఇది తక్కువ సమయంలో ఎక్కువ బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. మౌంటెన్ క్లైంబర్స్ వ్యాయామం: మౌంటెన్ క్లైంబర్స్ కొవ్వును కరిగించడానికి, కోర్ బలానికి చాలా ప్రయోజనకరంగా ఉంటారు. ఈ వ్యాయామం ప్రధానంగా కడుపు, తొడలు, భుజాలలోని కొవ్వును తగ్గిస్తుంది. పర్వతారోహకులు ప్రతిరోజూ 5 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల 250 కేలరీలు తగ్గుతాయి.

# సర్వరోగ నివారిణి.. ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..



ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తిప్పతీగ.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగతో జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ ను తయారు చేస్తారు. తిప్పతీగను ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని శక్తివంతమైన ఔషధ మొక్కగా అభివర్ణిస్తారు. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందించి.. మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. అలాగే.. తిప్పతీగలోని ఔషధ గుణాలు.. మధుమేహం, చర్మవ్యాధులు, కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి.తిప్ప తీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి.. ఇవి తరచుగా వచ్చే దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడతాయి..

తిప్పతీగ తీసుకోవడం ద్వారా ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం లభిస్తుంది.. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.డయాబెటిస్ కూడా తిప్పతీగ మంచిగా పనిచేస్తుంది. దీని జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది.తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. తిప్పతీగ కషాయాన్ని ఉదయాన్నే తాగితే చాలా మంచిది.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# ఫుడ్ కలర్స్‌తో డేంజర్



నేటి ఆకర్షణీయమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లలో ఉపయోగించే కృత్రిమ రంగులు ఆరోగ్యానికి హానికరం. ఐచీూ నష్టం, అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ సమస్యలు వంటి తీవ్రమైన సమస్యలకు కారణమవుతాయి. అమెరికాలో ఎనిమిది కృత్రిమ రంగులను నిషేధించారు. ఈ రంగులను నివారించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రకాశవంతమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లు మనల్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అయితే.. ఇవి చూసేందుకు బాగున్నా, తినేందుకు రుచికరంగా ఉన్నా.. మన ఆరోగ్యానికి మాత్రం చేయాల్సినంత చేటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫుడ్ కలర్ వల్ల మనకు ఎలాంటి నష్టం కలుగుతుందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. జిలేబీలు, క్యాండీలు, షర్బెట్‌లు, ఫ్లేవర్డ్ ఐస్ క్రీంలను తయారు చేయడానికి ఉపయోగించే అనేక సింథటిక్ ఫుడ్ కలర్స్ చాలా ప్రమాదకరమైనవని ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ కృత్రిమ రంగులు కంటికి ఇంపుగా, రుచిగా ఉన్నప్పటికీ, ఐచీూ నష్టంతో సహా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి. ఈ సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఐచీూ నష్టం, చర్మ అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ అసమతుల్యత, జీర్ణశయాంతర రుగ్మతలు, బలహీనమైన జ్ఞాపకశక్తి, పిల్లలలో హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు కలుగుతాయి. ఈ రసాయనాలు శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లలలో ఈ ప్రమాదాలను గుర్తించిన యునైటెడ్ స్టేట్స్, మానవ ఆరోగ్యంపై విషపూరిత ప్రభావాన్ని చూపుతున్నందున ఎనిమిది సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను నిషేధించింది. నిషేధిత రంగుల జాబితా ఇదే.. ఎల్లో 5, ఎల్లో 6, రెడ్ 40, రెడ్ 3, రెడ్ 10, బ్లూ 1, బ్లూ 2, గ్రీన్ 3 వంటి కలర్స్ ఉన్నాయి.

# బిజినెస్

## బ్యాంక్ వినియోగదారులకు గుడ్‌న్యూస్




ఈ యాప్ ద్వారా ఎంపిక చేసిన బ్రాండ్స్, అలాగే ఎంపిక చేసిన బ్రాండ్, ఇంధన ఖర్చులపై 3% వరకు రివార్డులు, డెబిట్ కార్డ్ లావాదేవీలపై జీరో ఫారెక్స్ మార్కప్, ఉచిత లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. ఇండస్ఇండ్ బ్యాంక్ తన అధునాతన ఆర్థిక యాప్ 'ఇండీ' ని మరింతగా విస్తరించుకుంటోంది. 1.5 కోట్ల మందికి పైగా ఉన్న రిటైల్ బ్యాంకింగ్ కస్టమర్లందరికీ ఈ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు, మ్యూచువల్ ఫండ్స్ సహా అనేక సేవలను ఒకే డిజిట్ వేదికగా అందిస్తోంది. ఈ యాప్ ఇప్పటికే గణనీయమైన పురోగతిని సాధించింది. 1.4 మిలియన్లకు పైగా కొత్త ఖాతాలు తెరవబడ్డాయి. 50% నెలవారీ యాక్టివ్ యూజర్ రేటు (పీూఖ) పరిశ్రమ బెంచ్‌మార్క్ 40% కంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ యాప్ నంబర్‌లెస్ డెబిట్ కార్డ్, వర్చువల్ సింగిల్-యూజ్ కార్డ్, డైనమిక్ ఏటీఎం పిన్‌లు వంటి వినూత్న ఫీచర్లను అందిస్తుంది. ఈ యాప్ ద్వారా డిజిటల్, బ్రాంచ్‌రహిత ఆన్‌బోర్డింగ్ ప్రక్రియ ద్వారా రోజువారీ బ్యాంకింగ్ లావాదేవీలు సులభతరం చేసేలా ఉంది. ఈ సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్, స్ట్రాటజీ హెడ్ చారు సచ్‌దేవా మాథుర్ మాట్లాడుతూ, ప్రస్తుత రిటైల్ వినియోగదారులందరికీ ఈ యాప్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులు నేటికాలానుగుణంగా మారుతున్న అవసరాలకు తగినట్లుగా అన్ని రకాల సేవలు పొందేలా డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను సృష్టించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ యాప్ ద్వారా ఎంపిక చేసిన బ్రాండ్స్, అలాగే ఎంపిక చేసిన బ్రాండ్, ఇంధన ఖర్చులపై 3% వరకు రివార్డులు, డెబిట్ కార్డ్ లావాదేవీలపై జీరో ఫారెక్స్ మార్కప్, ఉచిత లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. వడ్డీ రేటుతో అనుసంధానమై పొదుపు, ఆటో స్వీప్ ఫీచర్లు, రూ.5 లక్షల వరకు ఫ్లెక్సిబుల్ లైన్ ఆఫ్ క్రెడిట్ వంటి స్మార్ట్ డిపాజిట్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## పీఅండ్‌జీలో 7వేల మంది ఉద్యోగులపై వేటు




ప్రముఖ గ్లోబల్ ఎఫ్ఎంసీజీ కంపెనీ ప్రాక్టర్ అండ్ గ్లాంబుల్ వచ్చే రెండేళ్లలో తమ ఉద్యోగుల్లో 15 శాతం మందిని ఇంటికి పంపించాలని నిర్ణయిం చింది. ప్రపంచ వ్యాప్తంగా తనకున్న ఉద్యోగుల్లో దాదాపు 7,000 మందిపై వేటు వేయనున్నట్టు వెల్లడించింది. స్థానిక చట్టాలకనుగుణంగా తొలగింపులను చేపట్టనున్నట్టు తెలిపింది. ప్రాంతాల వారిగా ఎంత మందిని తొలగించేది ప్రస్తుతం సమాచారం అందుబాటులో లేదని పేర్కొంది. ఉద్వాసనలకు సంబంధించి రాబోయే రెండు ఆర్థిక సంవత్సరాల్లో ప్రణాళికలు అమలు చేయబడతాయని ఆ కంపెనీ తెలిపింది. "వాటాదారులకు నగదు రాబడిపై తమ బలమైన ట్రాక్ రికార్డ్‌ను కొనసాగిస్తాము. ఆర్థిక సంవత్సరం 2024-25 తొలి మూడు త్రైమాసికాల్లో వాటాదారులకు 13 బిలియన్ డాలర్ల విలువ చేసే డివిడెండ్, షేర్ల పునకొనుగోళ్ల ద్వారా అందించాము." అని పిఅండ్‌జి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఆండ్రీ షుల్టెన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శైలేష్ జెజురికార్ పేర్కొన్నారు. "పోటీ తీవ్రంగా ఉంది. భౌగోళిక రాజకీయ వాతావరణం అనూహ్యంగా ఉంది. సాంకేతికత రోజువారీ జీవితంలోని దాదాపు ప్రతి అంశాన్ని వేగంగా మారుస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం సేవలు అందని, తక్కువ సేవలు పొందుతున్న వినియోగదారుల అవసరాలను మెరుగ్గా తీర్చడం, కొత్త విభాగాలలోకి విస్తరించడం, మార్కెట్‌లను అత్యుత్తమ స్థాయిలకు పెంచడం ద్వారా భారీ వృద్ధిపై దృష్టి సారిస్తున్నాము." అని ఆ కంపెనీ పేర్కొంది.

# ట్రంప్‌పై సెటైర్లు.. కుప్పకూలిన టెస్లా షేర్లు

ఎలాన్ మస్క్ తీరు విసుగు కలిగిస్తోందని, అందుకే తాను అతన్ని వెళ్లమని కోరానని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య చెలరేగిన వివాదం టెస్లా షేర్లపై పెను ప్రభావాన్ని చూపింది. గురువారం ఒక్కరోజే టెస్లా షేర్లు ఏకంగా 14 శాతం పతనమయ్యాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ నుంచి 150 బిలియన్ డాలర్లకు పైగా ఆవిరైపోయింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో నాలుగు సార్లు టెస్లా షేర్లు నష్టాలను చవిచూశాయి. ఈ భారీ పతనంతో టెస్లా మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక ట్రిలియన్ డాలర్ల దిగువకు పడిపోయి, రోజు ముగిసే సమయానికి 916 బిలియన్ డాలర్ల వద్ద స్థిరపడింది. కంపెనీ చరిత్రలో ఒక్కరోజులో ఇంతటి భారీ నష్టాన్ని చవిచూడటం ఇదే తొలిసారి. ప్రభుత్వ వ్యయ బిల్లుపై మస్క్ చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా, మస్క్ వ్యాపారాలకు సంబంధించిన ప్రభుత్వ కాంట్రాక్టులను రద్దు చేస్తామని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడంతో ఈ వివాదం మొదలైంది. మస్క్‌తో వ్యవహరించడం కష్టంగా మారిందని, ఆయన అతిగా స్పందిస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. ఎలాన్ మస్క్ తీరు విసుగు కలిగిస్తోందని, అందుకే తాను అతన్ని వెళ్లమని కోరానని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు. ఎవరూ కోరుకోని ఎలక్ట్రిక్ కార్లను అందరూ కొనేలా చేసిన అతడి ఈవీ ఆదేశాన్ని తాను




తీసివేశానని, ఈ విషయం అతనికి చాలా నెలలక్రితమే తెలుసని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయినా అతడు పిచ్చివాడిలా ప్రవర్తించాడు అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. అంతకుముందు ఓవల్ ఆఫీస్ నుంచి ట్రంప్ మాట్లాడుతూ ఎలాన్, తాను మంచి సంబంధాలు కలిగి ఉన్నామని, ఇకపై ఉంటాయో లేదో తనకు తెలియదని అన్నారు. కొత్త బిల్లులో ఎలక్ట్రిక్ వాహనాలకు క్రెడిట్స్ లేకపోవడంపై మస్క్ అసంతృప్తిగా ఉన్నట్లు కనిపించారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. ట్రంప్ మీడియాతో మాట్లాడుతున్న సమయంలోనే ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా "ఏదైతేనేం" అని క్లుప్తంగా స్పందించారు. అంతేకాకుండా తాను లేకపోతే, ట్రంప్ ఎన్నికల్లో ఓడిపోయేవారని,, డెమొక్రాట్లు హౌస్‌ను నియంత్రించేవారు, సెనేట్‌లో రిపబ్లికన్లు 51-49 వద్ద ఉండేవారు అంటూ మరో పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఎలాన్ మస్క్ రాజకీయంగా మరింత క్రియాశీలక వైఖరిని తీసుకుంటున్నారు. కొత్త బడ్జెట్ బిల్లును 'అసహ్యకరమైన చెత్తబిల్లు' అని అభివర్ణించిన ఆయన, దానిని సమర్థించే చట్టసభ సభ్యులు భవిష్యత్ ఎన్నికల్లో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అనే బృందానికి అధిపతిగా ట్రంప్ ప్రభుత్వంలో పాలుపంచుకున్నప్పటి వైఖరికి ఇది భిన్నంగా ఉంది. ఆ ప్రత్యేక పదవిలో ఆయన పదవీకాలం మే 30తో ముగిసింది. టెస్లా అమ్మకాల గణాంకాలు బలహీనంగా ఉన్నప్పటికీ మే నెలలో కంపెనీ షేర్లు 22 శాతం మేర పెరిగాయి. అయితే, మస్క్, ట్రంప్ మధ్య బహిరంగ వివాదం ప్రారంభమైనప్పటి నుంచి ఈ వారం ఒక్కరోజే స్టాక్ విలువ దాదాపు 18 శాతం క్షీణించింది. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు దాదాపు 30 శాతం క్షీణించాయి. డిసెంబర్ 18న నమోదైన గరిష్ట స్థాయి 488.54 డాలర్ల నుంచి ఇది తీవ్ర పతనం.

## రూ.1,244 కోట్ల కుంభకోణం కేసులో తన్మయ్ శర్మ అరెస్ట్

దర్యాప్తులో భాగంగా వారు దక్షిణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ చికిత్సా కేంద్రాలు, దాని ప్రధాన కార్యాలయం, శర్మ ఇంటిని సోదా చేశారు. ఆ కంపెనీ 2018లో తన కార్యకలాపాలను మూసివేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పాల్ జిన్ సేన్‌ను కూడా అరెస్టు చేశారు.. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త తన్మయ్ శర్మ లాస్ ఏంజిల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రధాన ఆరోగ్య సంరక్షణ మోసం కేసులో అరెస్టు అయ్యారు. ఈ కేసు మొత్తం విలువ దాదాపు రూ.1,244 కోట్లు (ఖూణ 149 మిలియన్లు). 61 ఏళ్ల శర్మ సావరిన్ హెల్త్ గ్రూప్ వ్యవస్థాపకుడు, మాజీ జజుూ. ఈ సంస్థ గతంలో వ్యసనం నుండి బయటపడటం, మానసిక ఆరోగ్య సేవలను అందించేది. ఖూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ప్రకారం, శర్మ నకిలీ క్లెయిమ్‌ల ద్వారా ఆరోగ్య బీమా కంపెనీలకు మొత్తం ఖూవి149 మిలియన్లను మోసం చేశారు. తన కేంద్రాలకు రోగులను నియమించుకోవడానికి అతను దాదాపు వి21 మిలియన్లు (సుమారు రూ. 175 కోట్లు) అక్రమ లంచాలు కూడా ఇచ్చారని తేలింది. ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ అతనిపై ఎనిమిది నేరారోపణలు నమోదు



చేసింది. వాటిలో నాలుగు వైర్ మోసం, ఒక కుట్ర అభియోగం, అక్రమ రిఫెరల్స్‌కు సంబంధించిన మూడు అభియోగాలు ఉన్నాయి. కాలిఫోర్నియా సెంట్రల్ డిస్ట్రిక్ట్‌లోని ఖూ అటార్నీ కార్యాలయం ప్రకారం, సావరిన్ హెల్త్ గ్రూప్ మోసపూరిత వ్యూహాలను ఉపయోగించి, రోగులను వారికి తెలియకుండానే బీమా పథకాలలో మోసపూరితంగా నమోదు చేసింది. ఈ కేసును 2017లో దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భాగంగా వారు దక్షిణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ చికిత్సా కేంద్రాలు, దాని ప్రధాన కార్యాలయం, శర్మ ఇంటిని సోదా చేశారు. ఆ కంపెనీ 2018లో తన కార్యకలాపాలను మూసివేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పాల్ జిన్ సేన్‌ను కూడా అరెస్టు చేశారు. అతను నిర్దోషి అని అంగీకరించాడు. అతని విచారణ జూలై 29న ప్రారంభం కానుంది. నేరం రుజువైతే, అతను ప్రతి వైర్ మోసం ఆరోపణకు 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, కుట్రకు ఐదు సంవత్సరాలు, అక్రమ కిక్‌బ్యాక్ కౌంట్‌కు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. తన్మయ్ శర్మ అస్సాంలోని గౌహతికి చెందిన వ్యక్తి. అతను 1987లో దిబ్రూఘర్ మెడికల్ కాలేజీ నుండి మెడిసిన్ చదివాడు. అలాగే ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశాడు. దీని తరువాత, అతను ఖఖ, తరువాత ఖూ కి వెళ్లి, అక్కడ వైద్యం, పరిశోధన రంగంలో పనిచేశారు. శర్మ మొదట్లో తన ఫార్మాస్యూటికల్ ట్రయల్స్‌కు ఖఖలో గుర్తింపు పొందాడు. అతను 1987 లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తన మొదటి వైద్య లైసెన్స్ పొందాడు. తరువాత 1988 లో యునైటెడ్ కింగ్‌డమ్ జనరల్ మెడికల్ కౌన్సిల్ నుండి రెండవ లైసెన్స్ పొందాడు.

# ఐపీఎల్ 2025 జట్టు ప్రకటన

# స్పోర్ట్స్

ఐపీఎల్ 2025 సీజన్ జూన్ 3న జరిగిన ఫైనల్‌తో ముగిసింది. ఫైనల్లో ఆర్సీబీ పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. ఐపీఎల్‌లో ఆర్సీబీకి ఇది తొలి టైటిల్. 18 ఏళ్ల ప్రస్తానంలో ఆ జట్టు మూడు సార్లు ఫైనల్‌కు చేరినా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. నాలుగో ప్రయత్నంలో ఆ జట్టు టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. పంజాబ్ విషయానికొస్తే.. ఈ జట్టు 11 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరింది. రెండో ప్రయత్నంలోనూ ఆ జట్టుకు నిరాశే మిగిలింది. సీజన్ ఆద్యాంతం అద్భుతంగా రాణించినా పంజాబ్ తుది మెట్టుపై బోల్తా పడింది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆ జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. ఫైనల్లో ఓడినా పంజాబ్ మంచి మార్కులే కొట్టేసింది. ముఖ్యంగా ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాడు. శ్రేయస్ ఐపీఎల్‌లో మూడు వేర్వేరు ఫ్రాంచైజీలను ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025 టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌ను తాజాగా ప్రకటించారు. ఈ జట్టుకు సారధిగా పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో ఈ సీజన్ స్టార్లందరికీ చోటు




దక్కింది. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ఈ జట్టులో అత్యధికంగా నలుగురు ఆర్సీబీ ఆటగాళ్లకు చోటు దక్కింది. స్టార్ బ్యాటర్ విరాట్ కొహ్లి సహా జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, జోష్ హాజిల్‌వుడ్ చోటు దక్కించుకున్నారు. వికెట్‌కీపర్‌గా జితేశ్ శర్మ ఎంపికయ్యాడు. ఇంపాక్ట్ సబ్‌గా సీఎస్‌కే స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను ఎంపిక చేశారు. ఈ జట్టుకు ఓపెనర్లుగా విరాట్ కోహ్లి, గుజరాత్ ఆటగాడు సాయి సుదర్శన్ ఎంపిక కాగా.. వన్‌డౌన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాడు నికోలస్ పూరన్, నాలుగో స్థానంలో ముంబై విధ్వంసకర బ్యాటర్ సూర్యకుమార్, ఐదో స్థానంలో శ్రేయస్ అయ్యర్, ఆరో స్థానంలో జితేశ్ శర్మ, ఏడో ప్లేస్‌లో శశాంక్ సింగ్, ఆల్‌రౌండర్ల కోటాలో కృనాల్ పాండ్యా, స్పెషలిస్ట్ పేసర్లుగా బుమ్రా, హాజిల్‌వుడ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యారు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చిన ఆటగాళ్లతో ఈ జట్టు ఎంపిక జరిగింది. పంజాబ్ లోయర్ మిడిలార్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్‌కు ఈ జట్టులో అనూహ్యంగా చోటు దక్కింది. ఐపీఎల్ 2025 టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్: విరాట్ కోహ్లి, సాయి సుదర్శన్, నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్‌కీపర్), శశాంక్ సింగ?, కృనాల్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, జోష్ హాజిల్‌వుడ్, ప్రసిద్ధ్ కృష్ణ, నూర్ అహ్మద్ (ఇంపాక్ట్ ప్లేయర్)

## రిటైర్మెంట్ ప్రకటించిన ఐపీఎల్ దిగ్గజం




ఐపీఎల్ దిగ్గజ బౌలర్ పియూశ్ చావ్లా క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు ఇవాళ (జూన్ 6) వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాలీ క్రికెట్‌కు కూడా ఇది వర్తిస్తుందని పేర్కొన్నాడు. 36 ఏళ్ల పియూశ్ చావ్లాకు ఐపీఎల్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆరంభ సీజన్ నుంచి (2008) క్యాష్ రిచ్ లీగ్ ఆడుతున్న అతను 192 మ్యాచ్‌ల్లో 192 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్ల జాబితాలో సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో చహల్ (221), భువనేశ్వర్ కుమార్ (198) మాత్రమే చావ్లా కంటే ఎక్కువ వికెట్లు తీశారు. సునీల్ నరైన్ చావ్లాతో సమానంగా 192 వికెట్లు తీశాడు. 2008లో కింగ్స్ ఎలెవెన్ పంజాబ్‌తో కెరీర్ ప్రారంభించిన చావ్లా.. ఆతర్వాత కేకేఆర్, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. చివరిగా 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన చావ్లాను ఈ సీజన్ మెగా వేలంలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్ బౌలర్ అయిన చావ్లా 2006లో టీమిండియా తరపున టెస్ట్ అరంగేట్రం చేసి, ఆ ఫార్మాట్‌లో 3 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లు తీశాడు. ఆ తర్వాత 2007లో వన్డే, 2010లో టీ20 అరంగేట్రం చేసిన చావ్లా 25 వన్డేల్లో 32 వికెట్లు, 7 టీ20ల్లో 4 వికెట్లు తీశాడు. చావ్లా అంతర్జాతీయ కెరీర్ అంత సుదీర్ఘంగా సాగనప్పటికీ.. భారత్ గెలిచిన రెండు వరల్డ్‌కప్ టోర్నీల్లో భాగంగా ఉన్నాడు. చావ్లా 2007 టీ20 వరల్డ్‌కప్, 2011 వన్డే వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్లలో సభ్యుడిగా ఉన్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీఘడ్‌లో జన్మించిన చావ్లా.. సొంత రాష్ట్రం? తరపున 2008-2013 వరకు దేశవాలీ క్రికెట్ ఆడాడు. ప్రస్తుతం అతను గుజరాత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చావ్లాకు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోనూ ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఇందులో 137 మ్యాచ్‌లు ఆడిన చావ్లా మూడు 10 వికెట్ల ప్రదర్శనలు, 23 ఐదు వికెట్ల ప్రదర్శనల సాయంతో 446 వికెట్లు తీశాడు. దేశవాలీ క్రికెట్‌లో చావ్లా బ్యాటర్‌గానూ రాణించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతని పేరు మీద 6 సెంచరీలు, 36 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## మా నాన్నకు టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టం: రోహిత్ శర్మ

**ఇంటర్నెట్ డెస్క్:** రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు ముందు అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత రోహిత్ అత్యుత్తమ ఫామ్‌లో లేకపోయినా టెస్ట్ క్రికెట్ కొనసాగించాలనుకున్నాడు! అందుకే బీసీసీఐ (%దీజజ×%) ఆదేశాల మేరకు రంజీ ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. కానీ ఉన్నట్టుండి సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. హిట్ మ్యాన్ చేసిన ఈ ప్రకటన కేవలం అభిమానులనే కాకుండా, తన తండ్రిని కూడా బాధ పెట్టింది! ఛతేశ్వర్ పుజారా భార్య పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ క్రికెటర్స్ వైఫ్' అనే పుస్తక ఆవిష్కరణ ముంబయి వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మాటామంతీలో రోహిత్.. తన తండ్రి టెస్ట్ క్రికెట్‌ను ఎంతగా ఆరాధిస్తాడో వెల్లడించాడు. తాను టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడాన్ని ఆయన పూర్తిగా అంగీకరించలేదని వివరించాడు. 'మా నాన్న.. ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేసేవారు. మా కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. ఆయనకు టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసిన రోజు




నాకు ఇప్పటికీ గుర్తుంది. అప్పుడు మా నాన్న నుంచి నాకు పెద్దగా ప్రశంసలు రాలేదు. కానీ నేను టెస్ట్ క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసినప్పుడు కూడా ఆయన ఆ రన్స్ గురించి నాతో వివరంగా మాట్లాడేవారు. టెస్ట్ క్రికెట్‌పై ఆయనకున్న ప్రేమే ఇందుకు నిదర్శనం. అందుకే నేను సుదీర్ఘ ఫార్మాట్‌కు రైటైర్మెంట్ ప్రకటిస్తే మొదట ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన కూడా నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ వివరించాడు.



## బడ్జెట్ చెప్తే ఐటీ వాళ్లు మా ఆఫీస్‌కి వస్తారు

మంచు విష్ణు హీరోగా నటించి, భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమా 'కన్నప్ప'. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల క్రితం ఈ మూవీకి సంబంధించిన హార్డ్ డిస్క్ దొంగతనానికి గురవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. అది దొరికిందా లేదా అనేది పక్కనబెడితే విష్ణు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టేశాడు. ఈ క్రమంలోనే తెలుగులో రౌండ్ టేబుల్ పేరుతో ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో కన్నప్ప బడ్జెట్ గురించి ఆసక్తికర విషయాల్ని వెల్లడించాడు. కన్నప్ప సినిమాకు బడ్జెట్ ఎంతయిందని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. కచ్చితంగా మూడంకెల ఖర్చు అయిందని విష్ణు చెప్పుకొచ్చాడు. అయితే రూ.100 కోట్లు అయిందా? రూ.200 కోట్లు అయిందా? అని మరోసారి అడగ్గా.. ఈ ఏడాది ఇప్పటికే రిలీజైన చిత్రాల కంటే తమ 'కన్నప్ప' ఎక్కువని పేర్కొన్నడు. అలానే ఈ ఏడాదిలోనే విడుదలయ్యే పవన్ కల్యాణ్ 'ఓజీ' కంటే తమ మూవీ బడ్జెట్ ఎక్కువని క్లారిటీ ఇచ్చాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు.. తన ఆఫీస్‌కి వస్తారు? ఎందుకు ఈ గొడవ? అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నప్ప సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని గతంలో చెప్పిన మంచు విష్ణు.. గత కొన్నేళ్లుగా ఈ మూవీపైనే ఉన్నాడు. ఇందులో మంచు విష్ణు హీరో కాగా.. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ తదితర స్టార్స్ ఇందులో నటించారు. దీంతో మూవీపై కాస్తంత బజ్ ఉంది. కానీ చాన్నాళ్ల క్రితం టీజర్ రిలీజైనప్పుడు మాత్రం కాస్త గట్టిగానే ట్రోలింగ్ వచ్చింది. కానీ తర్వాత మరో టీజర్ విడుదల చేసినప్పుడు మాత్రం అది కాస్త తగ్గిందని చెప్పొచ్చు. మరికొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానున్న 'కన్నప్ప'.. విష్ణు కెరీర్‌ని ఎలా మారుస్తుందో చూడాలి?

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు  దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు  సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ఌ% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది.






## హరిహర వీరమల్లు వాయిదా.. దానివల్లే ఆలస్యమన్న నిర్మాత

జూన్‌లో రిలీజవుతున్న పెద్ద సినిమాల్లో హరిహర వీరమల్లు  ఒకటి. జూన్ 12న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది అయ్యే పనిలా కనిపించడం లేదని చాలారోజులగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. ఇప్పటికే పలుమార్లు సినిమాను పోస్ట్‌పోన్ చేసిన చిత్రబృందం తాజాగా మరోసారి మూవీని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత ఏ.ఎం రత్నం వెల్లడించాడు.

వాయిదా తప్పట్లేదు

జూన్ 12న సినిమా మీ ముందుకు తీసుకురావడానికి ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది కుదర్లేదని పేర్కొన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో వాయిదా వేయక తప్పడం లేదన్నాడు. హరిహర వీరమల్లును మరింత గొప్పగా మలచాలన్నదే తమ ప్రయత్నం అని, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని వివవరణ ఇచ్చాడు. దీనికోసమే మరికాస్త సమయం అవసరమవుతుందని, అందరి ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చాడు.

ఎప్పటికీ గుర్తుండిపోయేలా..

ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నాడు.. త్వరలో ట్రైలర్‌తోపాటు కొత్త విడుదల తేదీ ప్రకటిస్తాం అని తెలిపాడు. హరిహర వీరమల్లు సినిమాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య?



రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.



## బాహుబలి రీరిలీజ్.. రెండు పార్ట్‌లని ఒక్క పార్ట్‌గా ..

ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ టాలీవుడ్ చాలా ఎక్కువైంది. పాత సినిమాలని ప్రత్యేక సందర్భాలలో రిలీజ్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు తెలుగు సినిమాను ప్రపంచ వ్యాప్తి చేసిన బాహుబలి సినిమాని కూడా రీరిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మధ్య మహేష్ బాబు ఖలేజా రీరిలీజ్ చేయగా, ఈ మూవీకి భారీ స్పందన వచ్చింది. ఆ సినిమా సుమారు రూ.10 కోట్ల కలెక్షన్లను అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికీ ఖలేజా థియేటర్లలో ఆడుతుంది. అంతక ముందు ప్రభాస్ వర్షం సినిమా రాగా, దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే బాహుబలి సినిమాను కూడా రీరిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి ఫ్రాంచైజ్ రెండు భాగాలుగా విడుదలై, ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాల క్రేజ్ ఇప్పటికీ ఏ మాత్రం తగ్గలేదు. బాహుబలి సినిమాల రీరిలీజ్ చేస్తే బాగుంటుందని పలు సందర్భాలలో ఫ్యాన్స్ తమ అభిప్రాయాలు చెప్పుకొచ్చారు. బాహుబలి సినిమాలను అక్టోబర్ 2025లో థియేటర్లలో రీ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఫ్యాన్స్ కోసం టీమ్ ఓ ప్లాన్ వేసింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ట్రిమ్డ్ వెర్షన్‌గా ప్రేక్షకుల ముందుకు తెచ్చే ఆలోచన చేస్తున్నారట. ఈ నిర్ణయం సినిమాను కొత్తగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు మరింత వినోదం అందిస్తుంది. బాహుబలి రెండు పార్టుల్లోని అనవసర సీన్స్ ను తీసేసి, బాగా ఇంట్రెస్టింగ్ ఎపిసోడ్స్ ను మాత్రమే ఉంచి ఓ భాగంగానే రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇప్పటికే ఎడిటింగ్ వర్క్ ను కూడా మొదలుపెట్టారని అంటున్నారు. ఈ వార్తలు నిజమైతే బాహుబలిని ఒకే కథగా ప్రేక్షకులకి ముందుకు వచ్చి రీరిలీజుల్లో కూడా ట్రెండ్ సృష్టించడం ఖాయం అంటున్నారు. బాహుబలి సినిమా తరువాత టాలీవుడ్ పేరు మారు మోగిపోయిన విషయం తెలిసిందే.  ఈ మూవీ తరువాత ఎన్ని పాన్ ఇండియా సినిమాలు వచ్చినా.. బాహుబలి పేరు మాత్రం చరిత్రలో అలా నిలిచిపోతుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com